

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 40

సహర్
ఉ॥ 04 : 50

## కన్నుల పండుగగా వెంకటేశ్వరుడి కళ్యాణ మహోత్సవం



16లో...


# నల్లగొండ వార్త



**నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి**

మంగళవారం 2, ఏప్రిల్ 2024 16 పేజీలు




## నిరుద్యోగుల మనస్సును దోచుకోవడంలో
# విఫలం

- నల్గొండలో ఓటమి నమ్మలేకపోతున్నా
- ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచిన బీఆర్ఎస్
- చేసిన అభివృద్ధిని ప్రచారం చేసుకోలేకపోయాం
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడం బీఆర్ఎస్ అభిమతం కాదు
- నల్గొండ పర్యటనలో కేటీఆర్


**నల్గొండ, ప్రభాతవార్త ప్రతినిధి :** దశాబ్ద కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశాం. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలు చేశారు. చేసిన అభివృద్ధిని గడిచిన శాసనసభ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసుకోలేకపోయాం. నిరుద్యోగుల మనస్సును దోచుకోవడంలో విఫలమయ్యామని మాజీ మంత్రి, రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం నల్గొండ పర్యటనలో భాగంగా ఎండిన వరిపైర్లను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వివరాలు 2లో..



## ఎన్నికల హోరు
# క్రికెట్ జోరు

- ప్రతి సంవత్సరం రూ.లక్షల్లో బెట్టింగ్
- వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే
- గ్రామాల్లో కూడా ఆగని బెట్టింగ్
- బెట్టింగ్ ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు
- నల్గొండ ఎస్పీ చందనా దీప్తి




**నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ప్రకటనతో రాజకీయ హోరు కొనసాగుతోంది. దీనికి క్రికెట్ జోరు జతయింది.ఇండియన్ ప్రీమియర్ లీగ్ 9(ఐపిఎల్) క్రికెట్ సమరం మొదలైంది. ఎక్కువ మంది ఆదరించే క్రికెట్ పోటీలు ఒక వైపు, దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు మరోవైపు కొనసాగుతుండటంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా సందడి వాతావారణం నెలకొంది. గతంలో జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌కు బానిసై ఎంతో మంది యువత ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. క్రికెట్ క్రీడ అంటేనే చిన్నారుల నుంచి యువకుల వరకు ఎంతో క్రేజ్ గతంలో క్రికెట్ చూస్తూ ఆటగాళ్లను అనుకరిస్తూ మైదానంలో క్రికెట్ ఆడే యువత ఇప్పుడు కొత్త పంథాను మార్చుకుంది. మైదానంలో ఆడాల్సిన క్రికెట్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేసి అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లో లేదంటే టీవీల ముందు చేరి బెట్టింగ్ అనే మహమ్మారిని తమ జీవితంలోకి ఆహ్వానిస్తున్నారు.

2వ పేజీలో...



- కొనసాగుతున్న సన్నాహక సమావేశాలు
- నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లను నియమించిన ఏఐసీసీ
- పల్లెబాట పట్టిన బీఆర్ఎస్ అధినేత కేసిఆర్
- ప్రచారం ప్రారంభించిన బీజేపీ

## ఎన్నికలకు పార్టీ శ్రేణుల
# సమాయత్తం

**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. ఆయా పార్టీల అగ్రనేతలు పల్లె బాట పట్టారు. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సమస్యలను ముందు వేసుకుని ప్రజల వద్దకు వెళ్తున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామంటూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మరిన్ని హామీలను అమలు చేస్తామంటూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాజకీయ పక్షాలు సన్నాహక సమస్యలను నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపుతూ ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. సన్నాహక సమావేశాలతో రోజు రోజుకు పొలిటికల్ హీట్ పెరుగుతుంది. ఈ నెల 16న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదల కానుంది. ఆ తరువాత నామినేషన్‌ల స్వీకరణ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే గ్రామ, మండల, జిల్లా, ర్త్రాష స్థాయిలో పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేస్తూ గెలుపే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో రాజకీయ పక్షాలు ముందుకు సాగుతున్నాయి.

2లో ...

# ఎన్నికలకు పార్టీ శ్రేణుల సమాయత్తం

మొదటి పేజీ తరువాయి

మార్చి 30న నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం హుజూర్‌నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్‌మున్షి, రాష్ట్ర మంత్రులు ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. కాంగ్రెస్ గ్యారెంటీలను కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నల్గొండ లోక్‌సభ అభ్యర్ధి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఆరు నియోజకవర్గాల పరిధి నుంచి ముఖ్య నాయకులంతా ఈ సన్నాహక సమావేశానికి హాజరై విజయవంతం చేశారు. భారీ మెజార్టీతో నల్గొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్ధిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం అవుతున్నారు. ఈ క్రమంలోనే ఏఐసీసీ లోక్‌సభ నియోజకవర్గాల ఇంచార్జ్‌లను కూడా నియమించిన సంగతి తెలిసిందే. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ ఇంచార్జ్‌గా రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ ఇంచార్జ్‌గా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని నియమిస్తూ ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది వీరు ఇరువురు రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్ధులను గెలిపించే బాధ్యతలతో భుజస్కంధాలపై వేసుకుని ముందుకు సాగేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పల్లెబాట పట్టారు. మార్చి 31న సూర్యాపేట, నల్గొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఎండిన వరిపంటలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్ద ఎత్తున రైతులు తరలి వచ్చి సమస్యల గోడును కేసిఆర్ ముందు వెలుబుచ్చారు. బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్‌ను నింపేందుకు ఆయన పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుంది. రాష్ట్రంలో కరువు కాంగ్రెస్ తెచ్చిందని, వంద రోజుల్లోనే 200ల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఎండిన పంటలకు ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను తమ వైపు తిప్పుకునేందుకు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసిఆర్ రైతు సమస్యలను ముందు వేసుకుని పల్లెబాట పట్టారు. ఏప్రిల్ 02న అన్ని జిల్లా కేంద్రాల్లో రైతు సమస్యలపై వినతిపత్రాలను కలెక్టర్‌లకు అందజేయాలని ఈ నెల 6న నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. దీంతో పార్టీ శ్రేణులు ఆందోళనకు సిద్ధం అవుతున్నారు. రైతు సమస్యలు పరిష్కరించేంత వరకు బీఆర్‌ఎస్ పోరు సాగిస్తుందని కేసిఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు రైతుల సమస్యలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా నల్గొండ మండలం ముషంపల్లి గ్రామంలో ఎండిన వరిపైర్లను మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సోమవారం పరిశీలించారు. రైతులతో కేటీఆర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల పరిస్థితి ధీనంగా ఉందని రిజర్వాయర్‌లలో నీళ్ళు నింపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని కేటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అసమర్ధత కారణంగా రైతుల దుస్థితి అధ్వానంగా తయారైందని అన్నారు. రైతాంగానికి ధైర్యం చెప్పారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందని క్వింటాలకు రూ.500లు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నల్గొండ మండలంలో కేటీఆర్ పర్యటనకు రైతుల నుంచి స్పందన లభించింది. బీఆర్‌ఎస్ నాయకులు రైతుల సమస్యలను ముందు వేసుకుని పల్లెబాట పడుతున్నారు. రైతులు, ప్రజాసమస్యలపై పోరాటాలు చేసి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కృషి చేస్తున్నారు. బీజేపీ మాత్రం ప్రచారంలో దూసుకుపోతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ముందుగా అభ్యర్ధులను ప్రకటించిన ఘనత బీజేపీకే దక్కుతుంది. దీంతో ప్రచారంపై దృష్టి సారించి ప్రజలను కలుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీలోకి వివిధ పార్టీల శ్రేణులను ఆహ్వానిస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి గెలుపొందేందుకు బీజేపీ సర్వశక్తులు ఒడ్డుతుంది. ఏది ఏమైనప్పటికి వివిధ పార్టీల అధిష్టానాలు, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్ధులు పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# ఎన్నికల హోరు - క్రికెట్ జోరు

మొదటి పేజీ తరువాయి

దీంతో అటు ఆరోగ్యపరంగా, ఆర్దిక పరంగానే కాకుండా తల్లిదండ్రులను సైతం క్షోభకు గురిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం మార్చి,ఏప్రిల్ వచ్చిదంటే చాలు క్రికెట్ ప్రేమికులకు వినోదాన్ని అందిస్తోంది ఐపిఎల్, ఈ ఐపిఎల్ క్రికెట్ ద్వారా యువత పెడదోవ పడుతోంది. ఈజీగా మనీ సంపాదనే ధ్యేయంగా బెట్టింగ్‌వైపు అడుగులేస్తూ జేబులను గుల్ల చేసుకుంటున్నారు.గతంలో ముఖ్యమైన పట్టణాల్లో పరిమితమైన ఈ వికృత క్రీడ ఇప్పుడు పల్లెలకు కూడా పాకుతోంది.మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బులు లేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిన ద్విచక్రవాహనాలు,సెల్‌ఫోన్‌ల, బంగారు గొలుసులను తాకట్టుపెట్టి బెట్టింగ్ చేస్తున్నారు. జిల్లాలో కేంద్రంతో పాటు వివిధ మండలాల్లోని మారుమూల గ్రామాల్లో కూడా ఇదే తంతు నడుస్తోంది. తాను కట్టిన జట్టు, ప్లేయర్ గెలవాలనే ఆకాంక్షతో చదువులను సైతం పక్కన పెట్టి టీవిలను లేదంటే సెల్‌ఫోన్‌లకు అతుక్కుంటున్నారు. తీరా ఆ ప్లేయర్ గెలవకపోతే ఒత్తిడికి గురవుతున్నారు.అప్పు చేసి బెట్టింగ్‌లు పెట్టి ఒక వేళ డబ్బులను పొగొట్టుకుంటే వాటిని ఎలా తీర్చాలో తెలియక సతమతమవుతున్నారు. కొంతమంది గతంలో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. కాగా ఈ వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే సాగుతుండటంతో విషయం బయటకు పొక్కడం లేదు. ముఖ్యంగా ఈ వ్యవహారాన్ని అడ్డుకుందామని పోలీసులు యత్నిస్తున్నా చిన్న సాక్ష్యం కూడా దొరకడం లేదు. ఏ పది మంది యువకులు కలిసినా ఐపిఎల్‌కు సంబంధించిన విషయాలు మాట్లాడుకోవడమే తప్ప వేరే విషయాలు చర్చించకపోవడం గమనార్హం.


### బెట్టింగ్ అంతా ఫోన్‌లోనే...

జిల్లాలో పలుచోట్ల మండల కేంద్రాల్లో ఈ తరహా దందా ఎక్కువగా సాగుతోందని సమాచారం.బెట్టింగ్ రాయుళ్ల కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు,రిజిస్టర్లు మెయింటనెన్స్ చేస్తున్నారంటే ఏ తరహాలో దందా సాగుతుందో అర్ధం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఒంటిపూట బడులు ఉండటంతో మధ్యాహ్నం,రాత్రి వేళలో ఏ ఆటగాడిపై ఎవరు ఎంత చెల్లిస్తారు. వారు అనుకున్న విధంగా ఆ ఆటగాడు ఆడి టార్గెట్‌కు అయితే ఆ డబ్బులను ఏ విధంగా తీసుకోవాలనే దానిపై చర్చలకు ప్రత్యేక సమావేశాలు సాగిస్తున్నారు.లేదంటే సెల్‌ఫోన్‌లతో చర్చలకు దిగి ఏ ఆటగాడిపై ఎంత పెడుతున్నారనే విషయాలను స్పష్టం చేసుకొని బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు.ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేసి అందులో ముందుగానే యువకులు తమ పేర్లను నమోదు చేసుకొని బెట్టింగ్‌లకు పాల్పడుతూ, ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా చూసుకుంటున్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్ది బెట్టింగ్ రాయుళ్లు తమ పంథా మార్చుకుంటున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు అంతా బెట్టింగ్ సెల్‌ఫోన్‌లోనే కొనసాగుతోంది. ఈ సారి లోక్‌సభ ఎన్నికలతో పాటు ఐపిఎల్ మ్యాచ్‌లు జరగుతుండటంతో వీటిపై బెట్టింగ్ జోరుగా సాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు ఎన్ని ఓట్ల మెజారిటీ వస్తుంది ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు డిపాజిట్ దక్కతుందా లేదా అని అభ్యర్ధులపై బెట్టింగ్ జరగనుందని మరోవైపు ఐపిఎల్‌లో ఏబాల్‌కు ఎన్ని పరుగులు చేస్తారు ఎవరి వికెట్ ఎవరు తీస్తారు.... ఇలా రకరకాల అంశాలపై పందెం కాస్తారనే అంచనాలున్నాయి.

### -రేటింగ్సే బెట్టింగ్‌కు ఆధారం-

మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్ బలాబలాలను బుకీలు ఇస్తున్నారు.బలంగా ఉన్న జట్టుకు తక్కువ రేటింగ్ బలహీన జట్టుకు ఎక్కువ రేటింగ్ ఇస్తూ యువత జీవితాలతో బుకీలు ఆటలు ఆడుకుంటున్నారు.బెట్టింగ్‌లో కోల్పోయిన వస్తువులను వెనక్కి తీసుకురాలేక, ఇంట్లో నిజాన్ని చెప్పలేక మనోవ్యథ అనుభవిస్తున్నారు.ప్రతి ఐపిఎల్ క్రీడల్లో కొందరు ఉన న్నదంతా పొగొట్టుకుంటూమరి కొందరు లక్షలు సంపాదిస్తున్నారు. బెట్టింగ్‌లపై పోలీసులు నజర్ పెట్టినా వారికి చిక్కకుండా చాకచక్యంగా తప్పించుకుంటున్నారు.అయితే గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని బెట్టింగ్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. డిజిటల్ సేవలను మంచి పనులకు ఉపయోగించుకోవాల్సింది పోయి చెడు మార్గానికి వినియోగించుకునేందుకు యువత మొగ్గు చూపుతోంది. మ్యాచ్‌కు సంబంధించి వ్యవహారమంతా వాట్సాప్, హైక్, మెసెంజర్ల రూపంలో ఆన్‌లైన్‌లో సాగుతోంది. మ్యాచ్ ప్రారంభమైన 20నిమిషాల ముందే ఆయా జట్ల బలాబలాలపై బెట్టింగ్ కాస్తున్నారు. పందెంలో గెలిచినా ఓడినా డబ్బు ఆన్‌లైన్‌లోనే బదిలీ అవుతుంది. ఈ వ్యవహార మంతా గుట్టుచప్పుడు కాకుండా ఎవరికి తెలియకుండా కొనసాగుతోంది.పోలీసులు దీనిపై పటిష్ట నిఘా పెట్టి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బెట్టింగ్ ప్రలోబాలకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు
## నల్గొండ ఎస్పీ - చందన దీప్తి



ఐపిఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా జిల్లాలో బెట్టింగ్ లాంటి వాటిపై పోలీస్ శాఖ నిఘా ఉంచిందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు.బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల జీవితాలు ఆర్దికంగా పరమైన అవసరాలపై గమనిస్తూ ఉండాలని కోరారు.బెట్టింగ్‌లకు పాల్పడే వారి,బెట్టింగ్ నిర్వహకులు మద్యవర్తులు ఎవరైనా ఉంటే అలాంటి వారి సమాచారం స్థానిక పోలీసు అధికారులకు డయల్ 100కు జిల్లా ఎస్పీ8712670200కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# నిరుద్యోగుల మనస్సును దోచుకోవడంలో విఫలం

మొదటి పేజీ తరువాయి

నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో నల్గొండలో బీఆర్‌ఎస్ ఓటమిని నమ్మలేక పోతున్నామని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచార సభల్లో ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూసి మెజార్టీ సీట్లు గెలుచుకుంటామని ఆశించామని, దురదృష్టవశాత్తు ఓటమి పాలయ్యామని అన్నారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్ళిపోయామే తప్ప ప్రచారం చేయడంలో విఫలం అయ్యామనేది చేపట్టిన సర్వేలో స్పష్టమైందని అన్నారు. 1.6లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల మనస్సును దోచుకోవడంలో విఫలమయ్యామని అన్నారు. దశాబ్ధ కాలంలో రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్‌లు జారీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, వారి మనస్సును దోచుకోవడంలో మాత్రం విఫలమయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నోటిఫికేషన్‌లు ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచింది కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రైతుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందని దేశంలోనే వరి ఉత్పత్తుల్లో తెలంగాణ నెంబర్ 1 స్థానంలో నిలవడానికి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కారణమని అన్నారు. రైతులకు చేసిన సంక్షేమాన్ని సైతం ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యామని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరిసిస్‌ను తరిమికొట్టడంలో విజయం సాధించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందని, కాకపోతే సాధించిన విజయాలను చెప్పుకోలేకపోయామని అన్నారు.

ఉమ్మడి నల్గొండకు మూడు మెడికల్ కళాశాలలను మంజూరు చేయించి మెడికల్ విద్యను అందుబాటులోకి తెచ్చిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఓటమికి కేసిఆర్, ప్రజలు కారణం కాదని, చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ అభివృద్ధికి 100 రోజుల కాంగ్రెస్ అబద్ధాల పాలనకు వ్యత్యాసం ఏమిటో ప్రజలు అర్ధం చేసుకుంటున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టడం తప్ప పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదని అన్నారు. రైతులు, ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు అత్యంత జాగ్రత్తగా గమనిస్తున్నారని అదును చూసి గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి మూడు నెలలు గడిచినా రుణమాఫీ చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటిఆర్ విమర్శలు గుప్పించారు. బ్యాంకర్లు, రైతుల ఆస్తులను జప్తు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు బంధు పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఇస్తుందా అని ప్రశ్నించారు. రైతు బంధు అడిగితే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహంతో మాట్లాడిన విషయాన్ని గుర్తుచేస్తూ లోక్‌సభ ఎన్నికల్లో ఓటుతో వేటు వేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తిరిగి కాంగ్రెస్‌ను గెలిపిస్తే రుణమాఫీ చేయకపోయినా, రైతు బంధు ఇవ్వకపోయినా, కేఆర్‌ఎంబీ కేంద్రం చేతిలో పెట్టిన ప్రజలు మాత్రం మాకే ఓటు వేశారని అంటారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రపదజాలంతో మాట్లాడిన విషయాలను గుర్తుచేశారు. మెడలో పేగులు వేసుకుని తిరుగుతామని మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రినా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వానే పడగొట్టాల్సిన అవసరం బీఆర్‌ఎస్‌కు లేదని, ప్రభుత్వాలను కూల్చడం తమ పార్టీ అభిమతం కాదన్నారు. నల్గొండ, ఖమ్మంలో మానవబాంబులు ఉన్నాయని, ప్రభుత్వాన్ని పడగొడితే మానవ బాంబు అవుతా అని రేవంత్‌రెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసి ఏక్‌నాథ్‌షిండే అయ్యేందుకు రెడీగా ఉన్నాడని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.1.67కోట్లు ఆడబిడ్డలకు ఇవ్వాలని కోరారు. ఐదేండ్ల పాలన పూర్తి అయ్యాక ఎవరు ఏంటో ప్రజలే తెలుసుకుంటారని అన్నారు. నల్గొండ జిల్లాను నెంబర్ 1గా అభివృద్ధి చేశామని పదేండ్లలో అన్ని రంగాల్లో స్వర్ణయుగం తీసుకువచ్చామని అన్నారు. రాహుల్‌గాంధీ చౌకీదార్‌చౌర్‌గే పేర్కొనగా రేవంత్‌రెడ్డి మోడీ హమారా భాయ్ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. రాహూల్‌గాంధీ లిక్కర్ స్కాం లేదంటే కేజ్రీవాల్ అరెస్టు అన్యాయమంటే రేవంత్‌రెడ్డి మాత్రం కవిత అరెస్టు కరెక్టే అని పేర్కొనడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో 40 సీట్లు కూడా రావన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీజేపీలో వెళ్ళే మొదటి వ్యక్తి రేవంత్‌రెడ్డిననే పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో పోటీ చేస్తున్న నల్గొండ బీఆర్‌ఎస్ అభ్యర్ధి కృష్ణారెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా అహర్షిశలు శ్రమించి గెలిపించాలని ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్‌ఎస్ ఆదిపత్యాన్ని నిలబెట్టాలని కేటీఆర్ కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ః డిప్యూటీ తహసీల్దార్ రఘు

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 1ః** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల డిప్యూటీ తహసీల్దార్ రఘు అన్నారు. సోమవారం అనుముల మండలంలోని రామడుగు, మారేపల్లి, పులిమామిడి, శ్రీనాధపురం గ్రామాల్లో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రేడ్-ఏ ధాన్యానికి 2,203 రైతులకు అందించనున్నదని రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరచుకొని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రంలోకి ధాన్యం తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్.ఐ. శంకర్, ఏపీఎమ్ కళావతి, సీసీఎస్ చారీ, సైదయ్య, వీవోఏఎస్‌లు సైదయ్య, సురేష్, ఎమ్ఎస్, వీవో అధ్యక్షులు విజయలక్ష్మి, ధనమ్మ, కళ్యాణి, జయసుధ, శైలజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**పీఏసీఎస్ అధ్వర్యంలోః** అనుముల మండలంలో యాచారం, కొత్తపల్లి, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో పీఏసీఎస్ కొత్తపల్లి



అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈవో రావుల సత్యం ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారి వెంట ఏఈవో కళ్యాణ్, సిబ్బంది మట్టయ్య, శ్రీను, అయూబ్, శంకర్, జానకిరాములు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ఖాతాదారుల సొమ్మును వెంటనే చెల్లించాలి

నిరసన తెలిపిన ఖాతాదారులు



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** పైలాన్ కాలనీలోని పోస్టాఫీస్ వద్ద ఖాతాదారులు తాము జమ చేసుకున్న డబ్బు తమకు ఇవ్వండి అంటూ పోస్టాఫీస్‌ని బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పైలాన్ పోస్టాఫీస్‌లో సబ్‌పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చేతివాటంని ప్రదర్శించి పోస్టల్ ఖాతాలలో ఖాతాదారులు జమ చేసుకున్న సుమారు రెండు కోట్ల నగదును స్వాహా చేశాడు. దీనిపై ఉన్నతాధికారులు ఫిర్యాదు చేయగా పోస్టల్ ఉన్నతాధికారులు సర్వే నిర్వహిస్తున్నామంటూ నాలుగు నెలల పైగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. తాము పోస్టాఫీస్‌లో జమ చేసుకున్న డబ్బులను తమకు త్వరగా ఇవ్వాలని పలుమార్లు పోస్టల్ ఉన్నతాధికారులకు విన్నవించుకున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఖాతాదారులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులు కూడా పోస్టల్ ఖాతాలో నగదు న్యాయం చేసిన రామకృష్ణ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనిపై దేవరకొండ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మదన్ మోహన్‌ను వివరణ కోరగా ఖాతాదారుల నగదు పోవడంపై విచారణ కొనసాగుతుందని ఖాతాదారుల రికార్డుల నమోదు పూర్తి అయిందని దీనికి చేతివాటం ప్రదర్శించిన రామకృష్ణ స్టేట్మెంటన రికార్డ్ చేసి ఉన్నతాధికారులకు పంపించి త్వరలో ఖాతాదారుల నగదు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహాత్మ జ్యోతిబా పూలే బిసి గురుకులంను సందర్శించిన సెక్రటరీ

నాగార్జునసాగర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాలను మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సైదులు సోమవారం పరిశీలించారు. ఆయన పాఠశాలలోని అన్ని తరగతులను విధిగా తిరిగి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను తాను స్వయంగా కొన్ని అంశాల గురించి అడిగి విద్యార్థి నుంచి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఆయన వసతి గృహంలోనే హాస్టల్ భోజనశాల తదితరుల ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే పేద విద్యార్థులకు ఉత్తమమైన విద్యను మంచి ఆరోగ్యాన్ని అందించడానికి బిసి గురుకుల విద్యాలయ సంస్థ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను తీసుకొచ్చి పాఠశాలకు తగిన గుర్తింపును తీసుకురావాలని సూచించారు. డిగ్రీలో కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం




తక్కువగా ఉండడంతో విద్యార్థులను పాఠశాలలకు వచ్చే విధంగా సంబంధించిన అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట నల్లగొండ ఆర్‌సిఓ షకీనా, ప్రిన్సిపల్ రజనీకాంత్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రవీంద్రచారి, పూర్వ ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, మాధవరెడ్డి, పూర్వ విద్యార్థి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:





జవహర్ నవోదయ ఫలితాల్లో హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.యోగవర్షిని 5వ, ఎస్.దేవర్షిని 5వ తరగతి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి జవహర్ నవోద విద్యాలయానికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. నాణ్యమైన విద్య ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క విద్యార్థి చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలిః ఎమ్ఈవో బాలునాయక్


**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 1ః** ప్రతి ఒక్క విద్యార్థి చదువుపట్ల శ్రద్ధ చూపించాలని అనుముల మండల విద్యాధికారి బాలునాయక్ అన్నారు. సోమవారం హాలియాలోని లక్ష్య పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ తదితర అంశాల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించారు. ప్రత్యేక తరగతుల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులను, తల్లి తండ్రులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చదువు ద్వారానే ఏదైనా సాధించగలమని, అన్నింటికి చదువు మూలమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి అందరికి స్పూర్తిదాయకంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ ఎన్.సతీష్, ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎడమ కాలువకు నీటి విడుదల

నాగార్జునసాగర్, ఏప్రిల్ 1,ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి త్రాగునీటి అవసరాల కొరకు 1000 క్యూసెక్కుల నీటిని డ్యామ్ అధికారులు సోమవారం విడుదల చేశారు. 1000 క్యూసెక్కుల నుండి 2500 క్యూసెక్కుల వరకు పెంచనున్నట్లు తెలిపారు. నీటిని వృధా చేయకుండా త్రాగునీటి అవసరాల కొరకు మాత్రమే వినియోగించుకోవాలని అధికారులు కోరారు.



## గుప్త నిధుల కోసం తవ్వకాలు

గుర్రంపోడ్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని పాల్వాయి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలో గుట్ట పక్కన గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు. ఇది తెలుసుకున్న గ్రామస్తులు ఉదయం సమయంలో అక్కడికి చేరుకొని గ్రామ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఇలాగానే గతంలో ఇంతకుముందు కూడా గ్రామ శివారులో ఉండేటువంటి పురాతన కట్టడాలు ఉన్నటువంటి స్థలాల్లో నిధుల కోసం తవ్వకాలు జరిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరోసారి జరగకుండా అధికారులు ఏదైనా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన బార్ అసోసియేషన్

చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం కోర్టు ఆవరణలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు జడ్జీ వైష్ణవి మహతి ముఖ్య అతిథిగా హాజరై పలు న్యాయ సలహాలు, సూచనలు చేశారు. సత్వరం న్యాయ సేవలు అందించేలా అసోసియేషన్ పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా తాడూరి పరమేష్, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వేణు, సంయుక్త కార్యదర్శిగా జెల్లా రమేష్, కోశాధికారిగా పడమటి మమిపాల్‌రెడ్డి, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శిగా మక్తాల నర్సింహా, గ్రంధాలయ కార్యదర్శిగా నర్రి స్వామి, మహిళా కార్యదర్శిగా అల్లి స్వాతి, కార్యవర్గ సభ్యులుగా జక్కర్తి శేఖర్, పంజాల శ్రీశైలంలు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాల్యం వెంకటాచలపతి, వాకిటి నర్సింహారెడ్డి, పాల పరమేష్, కానుగుల వెంకటయ్య, చెన్నూరి రాధాకిషన్‌రావు, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త




రైతులు పండించిన పంటలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మార్కెటింగ్ సునిల్‌రెడ్డి, ప్రత్యేక అధికారి ఉషా, ఏపిఎం శ్రీనివాస్, కార్యదర్శి ఇందిర, సిసి శ్రీలత, విఏలు, గ్రామ సంఘాల కమిటీ సభ్యులు, రైతులు తదితరులున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ముఖ్యమంత్రికి లేఖ

నడిగూడెం, ఏప్రిల్01,ప్రభాతవార్త ::

తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక ఫైలెట్ ప్రాజెక్టు నిర్వహించాలంటూ వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టు ద్వారా లేఖ పంపారు. రోజు రోజుకు విపరీతంగా రసాయన ఎరువులు ఉపయోగించడంతో భూమి లోని భూసారం బాగా తగ్గుతుందని, పెట్టుబడులు పెరుగుతుండడంతో రైతులు అప్పులపాలు అవుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. రసాయనాలతో పండిస్తున్న పంటలను భోజనంగా తినడంతో రకరకాలు జబ్బులు వ్యాపిస్తున్నాయని, మధుమేహం రక్తపోటు గుండెజబ్బులు కామన్ అయ్యాయని పేర్కొన్నారు. క్యాన్సర్ కూడా సోకుతుందన్నారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాన్ పిస్టిసిడేల్, మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు నిర్వహించారని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ప్రకృతి వ్యవసాయంపై ఫైలెట్ ప్రాజెక్టు




నిర్వహణకు తొలి ఏడాది రూ.100కోట్లతో ప్రాజెక్టు ఎలా నిర్వహించాలని రూపొందించిన నివేదికను కూడా గోపి ముఖ్యమంత్రికి పంపిన లేఖలో పేర్కొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

నడిగూడెం, ఏప్రిల్01,ప్రభాతవార్త ::



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. సోమవారం స్థానికంగా డా.బీ.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ... సామాన్యులపై అధిక ధరలు మోపి వారి నడ్డి విరిచారని అన్నారు. గత దశాబ్ధకాలంగా నరేంద్రమోడీ ప్రభుత్వం దేశానికి ప్రజలకు చేసిన సేవను వివరించాలని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, వీరాచారి, గోపినాధ్, మురళి, రవి, విజయ్, వంశీ, శ్రీకాంత్, దినేష్, మహేష్, గోపి, భాను, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్ధులు

నడిగూడెం, ఏప్రిల్01,ప్రభాతవార్త ::



అబాకస్‌లో స్థానిక శ్రీసాయిపబ్లిక్ స్కూల్ విద్యార్ధులు గోల్డ్ మెడల్స్‌ను సాధించారు. పాఠశాలల్లో సోమవారం నిర్వహించిన అబాకస్ వేదిక్ మ్యాప్‌లో 8 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటుకున్నారు. గోల్డ్, సిల్వర్, మెడల్స్‌ను సాధించినట్లు ప్రిన్సిపల్ సులోచన తెలిపారు. రిషిత, ముకేష్, దీక్షిత, వృషిత్ గోల్డ్ మెడల్ సాధించగా మోక్షిత్ సాయి పనేత్ర, శ్రీజ, ఇందు సిల్వర్ మెడల్స్ సాధించారు. గెలుపొందిన వారికి ఎక్సలెన్స్ సర్టిఫికేట్‌లు అందజేశారు. విద్యార్ధులకు మెడల్స్‌ను పంపిణీ చేసి అబి నందించారు. గణితంపై అవగాహన కల్పించేందుకు సులభంగా నేర్చు కునేందుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు ఆవశ్యకతపై అవగాహన పెంచాలి

–5 కె రన్ కోత్త బస్టాండ్ నుండి సద్దలచేరువు వరకు

ప్రభాతవార్త సూర్యాపేట:




లోక్ సభ ఎన్నికల నేపధ్యంలో జిల్లాలో స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ నుండి సద్దల చెరువు వరకు 5కె రన్‌ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. శంకర్ విలాస్ సెంటర్ వద్ద మానవ హారం నిర్వహించి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతి ఒక్కరు ఓటు వేయాలని, ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని, ప్రలోభాలకు లొంగ వద్దని నిర్భయంగా ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా విద్య శాఖ అధికారి అశోక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశస్థాయిలో ఏడవ స్థానం సాధించిన కోదాడ విద్యార్థి

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన డాకస్టర్ కళ్యాణ్ చక్రవర్తి కుమారుడు నెమ్మాది శ్రీహాన్ స్థానిక నారాయణ విద్యాసంస్థలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. ఇటీవల జరిగిన ఒలింపియాడ్ పరీక్షలలో దేశ స్థాయిలో ఏడవ స్థానం సంపాదించినట్లు పాఠశాల యాజమాన్యం సోమవారం తెలిపింది. ఇంటర్నేషనల్ స్టాండర్ సైబర్ ఒలింపియాడ్ 2023-2024 సంవత్సరానికి గాను నేషనల్ లెవెల్‌లో నిలిచిన వారికి ఏప్రిల్ 1వ తారీఖున రవీంద్ర భారతిలో కౌన్సిల్ ఫర్ నర్చరింగ్ అకాడమిక్ పొటెన్షియల్ ఇన్ స్టూడెంట్స్ తరపున మెమొంటో, సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థలకు చెందిన నెమ్మాది శ్రీహన్ మెమొంటోను అందుకోవడం జరిగింది. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రమాదం భారిన పడిన ఉద్యోగికి ఆర్థిక సహాయం

**అనంతగిరి, ప్రభాతవార్త :** ఇటీవల బైక్ ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతున్న అనంతరగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన మట్టపల్లి రామకృష్ణకు తోటి ఉద్యోగులు అండగా నిలబడ్డారు. కోదాడ ఫ్లిప్కార్ట్ ఉద్యోగిగా పనిచేసిన మిత్రుడికి కుటుంబ ఇబ్బందులు దృష్ట్యా విషయం తెలుసుకుని రామకృష్ణను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ఫ్లిప్కార్ట్ టీం లీడర్ బొల్లికొండ రాజశేఖర్ మాట్లాడుతూ .. ఫ్లిప్కార్ట్ ఆఫీసులో పనిచేసే ఉద్యోగులంతా ఒకే కుటుంబంలోని కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి ఉంటామన్నారు. ఉద్యోగులలో ఎవరికి ఆపద వచ్చినా అందరం కలిసికట్టుగా ఒక గ్రూపుగా ఏర్పడి వారికి సహాయాన్ని అందిస్తా మని ఈ సందర్భంగా వారు పేర్కొ న్నారు. ఆపదలో ఆదు కునేందుకు ముందుకు వస్తున్న ఉద్యోగులకు బొల్లికొండ రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.



## కోదాడ వార్త



## ఫసల్‌భీమా యోజన పథకాన్ని అమలు చేయాలి

నడిగూడెం, ఏప్రిల్01,ప్రభాతవార్త ::



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని నల్గొండ పార్లమెంటరీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కమిటీ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు ఈ పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో కరువు నెలకొన్నందున తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వరిపైర్లు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయినందున వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపరిహారం మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కరువు సమస్యలు పెరిగాయన్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రధానమంత్రి ఫసల్‌భీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## బోద వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం, ఏప్రిల్01,ప్రభాతవార్త ::



బోద వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బోద వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సేప్టీకు ట్యాంకు పైపులకు జాలిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దోమల బయటకు రాకుండా ఉండేందుకు సేఫ్టిక్ ట్యాంకు పైభాగంలో జాలిని అమర్చుకోవాలన్నారు. బోద వ్యాధి సోకితే జరిగే నష్టాలను తెలియజేశారు. బోద వ్యాధి ఉన్న వారు దోమ తెరలను వినియోగించుకోవాలన్నారు. రాత్రి వేళల్లో నిద్రిస్తున్నప్పుడు దుస్తులను కప్పుకుని పడుకోవాలన్నారు. దోమల పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే వాటిల్లో ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. బోద వ్యాధి సోకితే వెంటనే వైద్యసిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్రవంతి, విజయకుమారి, రమ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిక

**నడిగూడెం, ఏప్రిల్౦1,ప్రభాతవార్త::**మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. 10వ వార్డు సభ్యుడు చింతలపాటి సైదులు మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ ఆధ్వర్యంలో బీజేపీ తీర్థం పుచుకున్నారు. పార్టీ కండువా కప్పి ఆయనను ఆహ్వానించారు. మండలంలో బీజేపీ పటిష్టతకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీలో చేరిన వారికి తమ పూర్తి సహకారం అండదండలు ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలు దోహదం

: ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ I ప్రభాతవార్త** వేసవి కాలంలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలో ఉప్పల లింగస్వామి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే వారి దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఎంతగానో దోహపదడుతుందన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మండల నాయకులు

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 1 ప్రభాతవార్త



భారతీయ రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజి మంత్రి కల్వకుంట్ల తారకరామారావును సోమవారం నార్కట్‌పల్లి శివారు లోని వివేరా హోటల్ వద్ద జిల్లా మరియు మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.నల్లగొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చెర్వుగట్టు ఆపద్ధర్మ సర్పంచ్ మల్గ బాలకృష్ణ మరియు ఇతర నాయకులు కలుసుకుని అభివాదాలు చేశారు.నల్లగొండలో జరుగు కేసీఆర్ పర్యటనకు వెళుతూ మార్గమధ్యలో ఆయన సేసదతీరడానికి వివేరాలో ఆగగా నాయకులు వారిని కలుసుకోడానికి బారులు తీరారు.రానున్న ఎన్నికల్లో అందరూ శక్తి వంచన లేకుండా పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

## శంభులింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 1 ప్రభాతవార్త



మండలంలోని చిన్ననారాయణపురంలోని గుట్టపైన అతి పురాతనమైన శ్రీ ముద్ద శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న పరమేశ్వరునికి సోమవారం సందర్భంగా నార్కట్‌పల్లి మాజి ఎంపిటిసి , చెర్వుగట్టు దేవాలయ మాజి ధర్మకర్త దంపతులు రాధరపు భిక్షపతి విజయలక్ష్మి, మాజి ఎంపిటిసి ఐతరాజు యాదయ్యలు స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజార్చనలు నిర్వహించి స్వామి వారిని కొలుచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన కమిటి సభ్యులు వారిని స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# సంస్థాన్‌నారాయణపురం ఎంపిపిపై వీడిన అవిశ్వాసం

### పంతం నెగ్గించుకున్న ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డిపై సోమవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మాణం వీడిపోనట్లు చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలో మొత్తం 13 మంది ఎంపిటిసిలకు గాను గత ఏడాది గుజ్జ ఎంపిటిసి మృతి చెందాడు. అవిశ్వాసం నిర్వహించాలంటే 1/3 మెజార్టీ అనగా కనీసం 9 మంది సభ్యులు బలపర్చాలి. కానీ సోమవారం నిర్వహించిన అవిశ్వాస సమావేశంలో 8 మంది సభ్యులు హాజరు కావడంతో అవిశ్వాసం వీగిపోయిందని ఆయన ప్రకటించారు.

### ఆర్డిఓ వైఖరిని నిరసనగా ఎంపిడిఓ కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ఎస్ ..

ఎంపిపి పై నిర్వహించిన అవిశ్వాసన సమావేశానికి అధికార పార్టీకి ఆర్డిఓ కొమ్ము కాస్తూ తమకు అన్యాయం చేశారని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపిటిసిలు సోమవారం సమావేశం అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం 12 మంది



ఎంపిటిసిలకు నోటీసులు జారీ చేసిన ఎన్నికలకు 13 మంది ఎంపిటిసిలు ఉన్నారని, అందులో 9 మంది సభ్యుల మద్దతు ఉంటేనే అవిశ్వాసం జరగుతుందని అధికార పార్టీకి ఆర్డిఓ మద్దతు ఇవ్వడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్డిఓ డౌన్..డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన కారులను చెదరగొట్టి ఎంపిటిసిలకు పక్కకు తీసి ఎలాంటి అవాంఛనీయన సంఘటనలు జరుగకుండా ఎస్ఐ జగన్ ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత

చింతపల్లి,1ఎప్రిల్,ప్రభాతవార్త:



పార్లమెంటు ఎన్నికల కోడ్‌లో భాగంగా చింతపల్లి మండలం గోడకొండ రిజర్వాయర్ చెక్ పోస్టు వద్ద సోమవారం పోలీసులు స్టాటిస్టికల్ సర్వేస్ టీంతో వాహన తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 2లక్షల 39 వేల రూపాయల నగదు పట్టకున్నట్లు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు. లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా నగదు తరలిస్తున్న చేత్రియాల సైదారావు అనే వ్యక్తి నుండి 1లక్ష 40వేల రూపాయలు,ఎల్లబోయిన నాగరాజు అనే వ్యక్తి నుండి 99 వేల రూపాయలను స్వాధీనం చేసుకుని నల్లగొండ డిటిఓ సేఫ్ కస్టడీకి పంపినట్లు తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో డబ్బులు పట్టుబడితే వాటికి సంబందించిన ఆధారాలు చూపించితే అప్పగిస్తామని,ప్రజలు ఆంధోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు తమ అవసరాల నిమిత్తం 50రూపాయలకు మించి డబ్బులను తీసుకెళ్లవద్దని సూచించారు.మద్యం,డబ్బుల పంపిణీ అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చింతపల్లి,1ఎప్రిల్,ప్రభాతవార్త:


చింతపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డువద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గడియ గౌరారం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ పి.విజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే రైతులు17 శాతం తేమతో కళ్లాల వద్దే ఆరబెట్టుకుని తాలు లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలన్నారు .అదేవిదంగా రైతులు తమ పేర్లను సెంటర్‌లో ధాన్యం పోసిన వెంటనే నమోదు చేసుకుకోవాలని,భూమి పట్టాదారు పాస్ బుక్కు,ఆదార్‌కార్డు, బ్యాంకు ఖాతా జీరాక్స్‌లను వెంట తెచ్చుకోవాలన్నారు.ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203,బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర



నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామాలలో దళారులకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోవద్దని ,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ.నరసింహ,ఎం.మౌనిక,ఆర్ఐ యాదయ్య,పిఏసిఎస్ సీఈవో రాజశేఖర్‌రెడ్డి, రఘునాథరెడ్డి,వినోద, అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర హోటల్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బీబీనగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర ఉడిపి హోటల్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు రుచికరమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, గుట్ట ఎంపిపి చీర శ్రీశైలం, గూడూరు మాజీ సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, వంగపల్లి మాజీ సర్పంచు కానుగు బాలరాజుగౌడ్, గడ్డం మధుసూదన్‌రెడ్డి, జాన సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్, ముష్కె జైపాల్‌రెడ్డి, జేరిపోతుల బాలయ్య, ఆంకర్ల అశోక్, తొర్రి కిషన్, ఈసారపు బాలరాజు, కృష్ణ, దావాడి రాములు, కౌడె ప్రభాకర్ తదితరులన్నారు.

## క్రీడా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

క్రీడా పోటీలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన చౌటుప్పల్ ప్రమీయర్ లీగ్‌లో గెలుపొందిన విజేతలకు సోమవారం ఆయన బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండోబహుమతిగా రూ.50 వేల నగదును అందజేశారు. ప్రమీయర్ లీగ్ టోర్నమెంట్స్‌కు నిర్వాహకులుగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, డిసిసి సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్‌లు వ్యవహారించగా, కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కమిటీల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ అంబేద్కర్, సుర్వి నర్సింహాగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజు, సందగళ్ల సతీస్, కొయ్యడ సైదులు, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, నాయకులు మొగుదాల రమేష్, బాలు మహేంద్ర, రావుల స్వామి, కొందూరు వెంకన్న తదితరులున్నారు.



# నిరుపేదలను ఆదుకొంటున్న గాంధీజీ ఫౌండేషన్

..డాక్టర్ కోడి శ్రీనివాసులు సేవలు ఆదర్శనీయం

.....లయన్స్‌క్లబ్ ఆఫ్ సేవా అధ్యక్షులు కొత్తపాటి సతీష్

చండూరు,1ఏప్రిల్,ప్రభాతవార్త:

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్న లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జనవరి నెల 1వ తేదీనుండి ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్‌క్లబ్ ఆఫ్ చండూరు ఆధ్వర్యంలో నాలుగవ నెల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్‌క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు లయన్ కొత్తపాటి సతీష్ హాజరై మాట్లాడుతూ జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో సేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయం,స్ఫూర్తిదాయకమన్నారు.మానవత్వానికి చేసిన సేవ బగవంతునికి చేసే సేవతో సమానమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫౌండేషన్ సేవలు విస్తృతం కావాలని ఆయన




ఆకాంక్షించారు.గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువమందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్స్ మెంబర్స్ గంజి యాదగిరి, మందడి శంకర్‌రెడ్డి, గుంటవ వెంకటేశం, డాక్టర్ పోలగోని రమేష్,పున్న వెంకటేశం, సామ రఘుమారెడ్డి, ఏనుగు వెంకట్‌రెడినడ, గార్లపాటి మహేందర్,వెంకటాచారి, అంజిబాబు, రాపోలు జగదీశ్వర్,రావిరాల రాజు,గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఋషిపాక యాదగిరి బోడ విజయ్,తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

మర్రిగూడ,1ఏప్రిల్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రం శ్రీ రామలింగేశ్వర భవన నిర్మాణ నూతన కమిటిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా పిడిగం వెంకటయ్య,ఉపాధ్యక్షునిగా పగడాల శ్రీరాములు, కోశాధికారి భూపరాజు లక్ష్మయ్య, సలహాదారులుగా వెంకట చంద్రయ్య,గ్యార నగేష్, కురంపల్లి జంగయ్య, యాచారం మల్లేష్,పగడాల చిన్న అంజయ్యలను ఎన్నుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధ్యక్షురాలు

– రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచన

**మునుగోడు, ఏప్రిల్ l, ప్రభాతవార్త:-**మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం గ్రామ సంఘం అధ్యక్షురాలు భారతమ్మ ప్రారంబించి రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ డి. మైసేశ్వరరావు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు లేకుండా చూసుకోవాలన్నారు. తేమ 17 శాతం మించకుండా ధాన్యాన్ని కేంద్రానికి తరలించాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ దాన్యానికి 2183 రూపాయలు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దుర్గ



భవాని, సిసి శ్రీనివాస్, వివోఏ రోజా, ట్యాబ్ ఆపరేటర్ రామలింగం, గ్రామ సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి గుడి పున:నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

...మాజీ ఎంపిటిసి



**మర్రిగూడ,1ఏప్రిల్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం రాజపేట తండా గ్రామ పంచయతీ పరిధిలోని పద్మశాలి కాలనీలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి గుడి పున:నిర్మాణానికి వట్టిపల్లి మాజీ ఎంపిటిసి రమావత్ భీమా నాయక్ సోమవారం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు.ధ్వజ స్తంభ నిర్మాణం కోసం ఈ విరాళంను అందించినట్లు భీమానాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రమావత్ లలిత,జయప్రకాష్,కోటేష్,ఈశ్వర్,చుక్కయ్య,లక్ష్మణ్‌నాయక్,నరేష్, దశరథ, ముత్యాలు,విజయ్ కాంత్, రాజేంద్ర,రవి, భిక్షం,నరేష్,దశరథ,తదితరులు ఉన్నారు.

## కుక్కలబారినుండి ప్రజలను కాపాడాలి

...కాసాల



**చండూరు రూరల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరిగిపోతుందని, రాత్రివేళల్లో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులపై, ప్రజలపై గ్రామాలో కుక్కలు వెంట పడుతున్నాయని,దీంతో ప్రమాదాల బారిన పడుతున్నారని సామాజిక ఉద్యమ నాయకుడు,సమాచార హక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో పశువులు,మేకలపై వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని అన్నారు.వీధికుక్కల సంతానోత్పత్తి,పెరుగుదల నివారించి ప్రజలను వాటి బారిన పడకుండా ప్రభుత్వ యంత్రాంగం తగు చొరవ చూపాలన్నారు.

## బూర నర్సయ్య గెలుపుకోసం కృషి చేయాలి

...సోమ నర్సయ్య

**చండూరు,1ఏప్రిల్,ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపుకు కార్యకర్తలు,నాయకులు కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సోమ నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని శీల అనసూయ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మోడి నాయకత్వాన్ని మరోసారి బలపరుస్తూ బూర నర్సయ్య గెలుపుకోసం అహర్నిషలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బొమ్మరబోయిన రాజు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీను, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం ,మాజీ మండల అధ్యక్షులు కాసాల జనార్ధన్‌రెడ్డి,మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున, నాయకులు పడసనబోయిన శ్రీను,నలపరాజు యాదగిరి, బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన రామాలయం ప్రారంభం

..హాజరైన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు,1ఏప్రిల్,ప్రభాతవార్త:



చండూరు మండల పరిధిలోగల కోటయ్య గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం ప్రారంభం అయ్యింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు , జిల్లా నాయకులు గంట సత్యం,కోడి గిరిబాబు, మాజీ సర్పంచులు మేకల యాదయ్య,మేకల వెంకన్న, చండూరు పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,సాపిడి రాములు, భూతరాజు ఆంజనేయులు,గండూరి జనార్ధన్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అక్రమ రిజిస్ట్రేషన్‌లపై విచారణకు ఆదేశం

**చండూరు,1ఏప్రిల్,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలోని వెంచర్లలో కొందరు జర్నలిస్టులు తప్పుడు పత్రాలతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్కుమెంటర్లను రద్దు చేయాలని కోరుతూ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట భిక్షం అడ్వకేట్ సుబ్రమణ్యంకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ఆధారాలతో నివేదిక సమర్పించాలిన మండల పరిషత్ అధికారికి, తహసీల్దార్‌కు ,మున్సిపల్ కమీనర్‌కు ఆయన ఆదేశాలు జారీ చేశారు.



## చండూరు ఎంపిపిపై నెగ్గిన అవిశ్వాసం

చండూరు రూరల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:



చండూరు మండల పరిషత్ కార్యాలయంలో కోర్టు ఆదేశాల మేరకు ఆర్డీవో సోమవారం అవిశ్వాస సమావేశం నిర్వహించారు.మొత్తం 10మంది ఎంపి టిసిలకు గాను 9మంది హాజరయ్యారు.ఎంపిపి పల్లె కళ్యాణి గైర్హాజరు అయ్యారు. అవిశ్వాసానికి మద్దతుగా 9మంది ఎంపిటిసిలు చేతులెత్తారు. ఇందులోఆరుగురు బిఆర్ఎస్ ఎంపిటిసిలుకాగా, ముగ్గురు కాంగ్రెస్ ఎంపిటిసిలు ఉన్నారు.త్వరలో ఇన్చార్జ్ ఎంపిపి బాధ్యతలను వైస్ ఎంపిపికి అప్పగించనున్నారు.ఈ నెల 4న వైస్ ఎంపిపి అవ్వారి గీత అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం జరుగనుంది.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపి పార్టీని ఓడించాలి




**చిట్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని వామపక్ష లౌకిక శక్తుల్ని గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపునిచ్చారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో సోమవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలను చైతన్యం చేయడం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి జూన్ 1 వరకు సభలు, సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ఒకే దేశం, ఒకే నాయకుడు, ఒకేపార్టీ అనే నినాదంతో హిట్లర్ విధానాలను మోడీ అమలు చేస్తున్నారని అన్నారు. వామపక్షాల మద్దతుతో 2005లో ఏర్పడిన యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు 4శాతం కేటాయిస్తే దీనిని ఇప్పుడు మోడీ ప్రభుత్వం 1.5శాతానికి తగ్గించడం యంత్రాలతో పనులు చేయించడం ద్వారా పనులు లేక గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులు తమ ప్రాంతాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మికుల పట్ల రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కేరళ ప్రభుత్వం ఇచ్చినట్లుగా రోజుకు రూ.600 కూలీ రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలని సూచించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, హేమంత్ సోరెన్‌లను జైలులో పెట్టడం, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు మీద కేసు పెట్టడం దారుణమన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌కు మా సంఘం మద్దతు ప్రకటించిందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, కార్యదర్శి నారీ ఐలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రవి నాయక్, సరోజన, జిల్లా నాయకులు చింతపల్లి లూర్దు మారయ్య, బొడ్డు బాల సైదులు, కల్లూరి కుమారస్వామి, అలివేలు, దండు నాగరాజు, హనుమంతు, ఆంజనేయులు, అంజయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## కేతేపల్లిలో పోలీస్ కేంద్ర బలగాల కవాతు

**కేతేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండల కేంద్రంలో సోమవారం పోలీస్‌శాఖ ఐటిబిపి సెంట్రల్ ఫోర్స్‌ల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా శాలిగౌరారం సిఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. మన ప్రజాస్వామ్య దేశంలో కుల, మత,లింగ వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఓటరు తన ఓటు హక్కు ద్వారా పార్లమెంట్‌కు ప్రతినిధులను ఎన్నుకోవాలన్నారు. ప్రజలంతా సంయమనంతో వ్యవహరించి ఓటింగ్ పాల్గొనాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలతో వ్యవహరించాలన్నారు. కేతేపల్లి ఎస్ఐ శివతేజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కవాతులో ఐటిబిపి కమాండర్ ఈశ్వర్ సింగ్ భాటియా, కేతేపల్ల పోలీస్ సిబ్బంది, ఐటిబిపి సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కేతేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో సోమవారం కేతేపల్లి యంపిడివో బి. శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీప ప్రాంత రైతులు ఈ సెంటర్‌ను వినియోగించుకోవాలని శుభ్రమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకు రావాలన్నారు. కేతేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కొనుగోలు కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో సహకార సంఘం ప్రతినిధి వెంకన్న, వ్యవసాయ శాఖ ఏఈఓ బాలరాజు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గోధుమగడ్డ కరుణాకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. సోమవారం మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ్మాగౌడ్ హాజరై కరుణాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మృతుడి కుటుంబానికి ఆమె రూ. 5వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిరగోని శ్రీశైలం నాయకులు మారగోని యాదయ్య, కాటం సత్తయ్య, గోలి గణేష్, ఏనుగు సుధాకర్‌రెడ్డి, అరూరి నర్సింహ్మ, ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు,



సుర్కంటి శంకర్‌రెడ్డి, మేడబోయిన సత్తయ్య, గోలి మహేష్, చెరుకు నాగరాజు, చెరుకు నరేష్, మేడి రాజు, అంశల శ్రవణ్, పబ్బు గిరిప్రసాద్, దొండ యాదయ్య, గోలి నరేష్, ఉమ్మెంతల శివ, ఆరూరి శివ, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులను సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రైతుల దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల తహశీల్దార్ కృష్ణ సూచించారు. చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం ఏ గ్రేడ్ రూ. 2,203, సాధారణ రకం రూ. 2183 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. అలాగే మండలంలోని వనిపాకల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి ఏపిఎం వద్ద ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చిన వెంటనే మ్యాయిచర్ 17 శాతం వచ్చే వరకు ఆరబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జున్, మేడి నర్సింహ్మా, కట్టంగూర్ మల్లేష్, ఐకెపి సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేతేపల్లి మండలంలో ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రచారం

**కేతేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కేతేపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపి అభ్యర్థి డా. బూర నర్సయ్యగౌడ్‌ను గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు అనిత, రోశయ్య, శ్రీనివాస్‌గౌడ్, నరసింహచారి, వెంకట్, గోపనబోయిన కృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కొత్త జీవితానికి అంకురార్పణ

**నల్లగొండ రూరల్ ఎప్రిల్ 1 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులు తమ జీవితంలో సుదీర్ఘకాలం తమ బాధ్యతలను నిబద్ధతగా వ్యవహరించడానికి కుటుంబాలను కూడా పట్టించుకోకుండా విధి నిర్వహణ చేసిన వారికి ఉద్యోగ విరమణ అనేది ఒక కొత్త జీవితానికి అంకురార్పణ అని దీనిని వారు తమ శేష జీవితాలను తమ తమ కుటుంబాలతో ఆనందోత్సాహాలతో ఆహ్లాదకరంగా గడపాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పానగల్లు ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ కుమారి అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఆమె అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.పాఠశాలకు చెందిన తెలుగు భాష సీనియర్ ఉపాధ్యాయులు కోమటి మధుసూదన్ , జీవశాస్త్ర ఉపాధ్యాయులు పసుపులేటి సత్య నారాయణలు తమ పదవీ కాలం ముగియడంతో ఉపాధ్యాయులు వారికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, పూర్వ విద్యార్థులు వీడ్కోలు పొందుతున్న ఉపాధ్యా యులతో తమ అనుబంధాలను, అనుభవాలను పంచుకుని వారికి వీడ్కోలు పలుకుతూ ఉద్వేగానికి లోనయ్యారు.విద్యార్థులు ఆయా ఉపాధ్యాయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని తమ జీవితాలలో క్రమశిక్షణ, జ్ఞానార్జన, జ్ఞానాన్ని పంచి పెంచుకోవడం వంటి విషయాలను తప్పక పాటించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులు కోరారు.అనంతరం పాఠశాల తరఫున వారికి శాలువాలు మరియు పూలదండలతో సతీసమేతంగా ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం ఆద్యంతం తెలుగు ఉపాధ్యాయురాలు కుశలకుమారి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో గురువులకు తమ భక్తిని చాటుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు పరశురాములు, ఉపేందర్, వినాయక్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ ఇంతియాజ్, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ యల్లమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత జాబితాలో భూముల మాయం

## వార్త కథనానికి స్పందించిన తహసీల్దార్

- 160 సర్వే నెంబర్‌పై పూర్తి విచారణకు ఆదేశం
- జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నివేదిక పంపుతాం
- తహసీల్దార్ విజయ్ కుమార్




**చింతపల్లి,1ఏప్రిల్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలో సర్వే నెంబర్ 160లోని 16 ఎకరాల 30 గుంటల భూమి 1954 నుండి ఇప్పటివరకు నిషేధిత జాబితాలో ఉన్న భూమిని కొందరు అక్రమార్కులు తప్పుడు ఓఆర్సి పత్రాలతో ఒక వ్యక్తి తాను కొనుగోలు చేసిన 5 ఎకరాల 35 గుంటల భూమి నిషేధిత జాబితాలో నుండి తొలగించడానికి ఏకంగా తానే స్వయంగా సృష్టించుకున్న తప్పుడు ఓఆర్సీ పత్రాలతో అవినీతి అక్రమాలు చేయడంలో దిట్ట అయిన అధికారులతో కుమ్మక్కై నిషేధిత జాబితా నుండి తొలగించాడు. ఇట్టి విషయంపై మార్చి 30వ తేదీన శనివారం " నిషేధిత జాబితాలో భూములు మాయం" అనే శీర్షికకు సోమవారం చింతపల్లి తహసీల్దార్ విజయ్‌కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 160కి సంబందించి కార్యాలయం నుండి ఓఆర్సీ కోసం ఎలాంటి అనుమతులు ఉన్నతాధికారులకు వెళ్లలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్డీవో కార్యాలయం నుండి ఒక వేళ ఇట్టి సర్వే నెంబర్‌పై ఓఆర్సీ జారీ చేయలేదని తెలిసిన ఎడల అట్టి పట్టాలను రద్దు చేసి ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని తప్పుడు పత్రాలు సృష్టించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 160 సర్వే నెంబర్ గురించి పూర్తి వివరాలు దస్త్రాలను పరిశీలించి సమగ్ర విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. కాగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినందున వారి ఆదేశాలమేరకు సదరు సర్వే నెంబర్‌పై పొజిషన్‌లో ఉన్న వ్యక్తుల వద్ద పూర్తి సమాచారం సేకరిస్తామన్నారు.

# ఇష్టానుసారంగా చెట్లను నరికివేత

> మామూళ్ల మత్తులో అటవీశాఖ అధికారులు
>
> మొక్కల పెంపకానికి లక్షలు వెచ్చించి బొగ్గుపాలు అవుతున్న వైనం

**నూతనకల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటినుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నివారణ కోసం బడ్జెట్‌లో లక్షల కోట్లు వెచ్చించి హరిత తెలంగాణే ధ్యేయంగా తెలంగాణ ప్రాంతంలో అటవీ విస్తీర్ణం పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తూ హరితాహారంలో భాగంగా నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను నాటి పెంచుతున్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో హరితవనం ఏర్పాటు చేసి మొక్కలకు రక్షణ కల్పిస్తూ పెంచుతున్నారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక హరితవనం కూడా ఏర్పాటు చేసి ఉపాధిహామి సిబ్బందితో మొక్కలను నాటి, మొక్కలను నర్సరీల్లో పెంచి వర్షాకాలం సీజన్‌లో వివిద ప్రదేశాలలో నాటి వాటిని సంరక్షించే బాధ్యత ఉపాధి హామి అధికారులు తీసుకొని వారి పర్యవేక్షణలో సంరక్షిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్య సాధనకోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాదిహామి ఫీల్డ్ అసిస్టెంట్, ఏపివో, ఎంపిడివోల వంటి అధికారుల పర్యవేక్షణలో ప్రభుత్వ భూములలో వివిద ఖాళీ ప్రదేశాలలో, రోడ్డుకు ఇరువైపులా, పాఠశాలల్లోనూ, గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన హరిత వనంలోనూ నాటించి పెంచే బాధ్యత ఆ శాఖ అధికారులు తీసుకుంటే వీటిని అన్నింటినీ రక్షించాల్సిన అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఇష్టానుసారంగా అడువులు నరికివేతకు గురి అవుతున్నాయి. ఇష్టానుసారంగా నరికివేస్తూ పర్యావరణాన్ని రక్షించాల్సిన అధికారులు అడవులలోఅటవీక జంతువులను రక్షించాల్సిన అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో హరితం బొగ్గు వ్యాపారుల చేతిలో కలపను అక్రమంగా తరలించే వారి చేతిలో హరించిపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక శాఖ అధికారులు నాటుతుంటే ఇంకొక శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నరికివేతకు గురి అయితే పర్యావరణాన్ని కాపాడేది ఎలా ప్రజలంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకున్నా బొగ్గుబట్టీ వ్యాపారం చేసేవారు కలప ఇతర అవసరాలకు వినియోగించుకునే వారు సైతం చెట్లను ఇష్టానుసారంగా నరికివేస్తున్నారు. మండల పరిధిలోని వివిద శాఖల అధికారులు అక్రమ వ్యాపారస్తులను అనుమతులు అడిగితే అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తప్పుడు సమాధానం చెబుతూ ఉన్నారు. దొరికినప్పుడే సంబందిత అధికారులతో కుమ్మక్కై గతంలో అనుమతి తీసుకున్నట్లు తప్పుడు ధృవీకరణ పత్రాలను అందజేసి అక్రమ వ్యాపారాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అక్రమ నరికివేత వ్యాపారస్తులతోపాటు అటవీశాఖ అధికారులకు కూడా భాగస్వామ్యం ఉన్నదని ఆరోపిస్తున్నారు. అనుమతులు లేని బొడ్డు బట్టీల మామూళ్ల మత్తులో అధికారులు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో కొన్ని గ్రామాలలో రెండు మూడు ప్రదేశాలలో బొగ్గు బట్టీలను ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు. ఇట్టి బొగ్గు బట్టీలకు కొన్ని రకాల కంపచెట్లు సర్కారు, తుమ్మలు వంటివి మాత్రమే అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో ప్రభుత్వం అనుమతించని భారీ వృక్షాలను సైతం అనుమతులు ఇస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని, ఆశయాన్ని నీరుగారుస్తున్నాయని, రక్షించాల్సిన అధికారులే చెట్లను హరింపజేయడం సోచనీయమని ప్రజలు అంటున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చెట్లను నరికివేస్తున్న, తప్పుడు అనుమతులు అందజేస్తున్న అధికారులను, అనుమతులు లేకున్నా అప్పటికప్పుడే అనుమతులను ఇస్తున్న వారిపై చర్యలు తీసుకొని పర్యావరణాన్ని, హరిత వనాలను సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



# పడకేసిన పారిశుద్ధ్యం





- డంప్ యార్డులను తలపిస్తున్న రోడ్లు
- దోమల బెడదతో విజృంభిస్తున్న విషజ్వరాలు
- పారిశుధ్యపై కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు

**ఆలేరు ప్రభాతవార్త:** ఆలేరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో మున్సిపాలిటీలోని రోడ్లపై ఎటు చూసినా డంఫ్ యార్డులను తలపిస్తున్నాయి. రోడ్లు, వీధులు, డ్రైయినేజీల్లో చెత్తాచెదారం పేరుకు పోయి దుర్గంధం వెదజడంతో.. విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ఎప్పటికప్పుడు చెత్తను తొలిగించి బీచింగ్ చల్లాల్సిన ఉన్నా ఆ ఊసే లేదు. చెత్తను తొలిగించే బాధ్యత తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు పారిశుధ్యపై కన్నెత్తి చూడటంలెదు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో రోడ్లన్నీ చెత్తతో నిండిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

### మున్సిపాలిటీలో పరిస్థితి ఇదీ..

ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా 5530 గృహాలు ఉన్నాయి. రోజుకు 2.4 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్తను సేకరించాల్సి ఉంటుంది. అయితే ఎప్పటికప్పుడు చెత్తను సేకరించకపోవడంతో స్థానికులు చెత్తను రోడ్లపై పారేస్తున్నారు. వీధులోలన చెత్తడబ్బాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణ లేకపోవడంతో వాటిని ఎవరూ వినియోగించడంతో లేదు. చెత్తను ఆరుబయట వేయకుండా అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం కాలనీల్లోని ఇళ్లలో చెత్త సేకరణకు కోసం వాహనాలు వెళ్లాల్సి ఉన్నా రోజుల తరబడి చెత్త సేకరణ వాహనాలు రావడం లేదని పలు కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇళ్ల మధ్య, రోడ్లపై చెత్త కుప్పలను రోజుల తరబడి తొలగించకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది జ్వరాల బారిన పడుతున్నారని పలువురు వాపోతున్నారు. పన్నుల వసూళ్లపై శ్రద్ధ చూపే అధికారులు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తుండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు చెత్తను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### పెద్దవాగులోనే చెత్త డంపింగ్

ఆలేరు మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు లేకపోవడంతో మున్సిపాలిటీలో సేకరించిన చెత్తను పెద్ద వాగులో డంపింగ్ చేస్తున్నారు. డంపింగ్ యార్డు నిర్మాణం కోసం కోటి రూపాయలు కేటాయించారు. రామసముద్రం వెళ్లేదారిలో 844 సర్వేనం బర్లో డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించి మూడేళ్లు గడుస్తున్న ఇప్పటికీ డంపింగ్ యార్డు పనులు ముందుకు సాగలేదు. దీంతో మున్సిపాలిటీలో సేకరించిన చెత్తను పెద్దవాగులో డంపింగ్ చేస్తున్నారు.

### ఇబ్బందులు పడుతున్నాం : బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్



వార్డుల్లో చెత్త పేరుకుపోతుంది. దీంతో దోమలు వ్యాపించి జ్వరాల బారిన పడుతున్నాం. కొన్ని వార్డుల్లో చెత్త సేకరణ వాహనాలు రావడం లేదు. ఫాగింగ్, బ్లీచింగ్ చల్లడం లేదు. డ్రైయినేజీలు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి.

### ఆలేరు మున్సిపాలిటీ సమస్య పరిష్కరిస్తాం కే.లక్ష్మీ,మున్సిపల్ కమిషనర్



ఆరు బయట చెత్తను వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. వీది వ్యాపారులు రోడ్డుపై చెత్త వేస్తే జరిమానాలు విధిస్తున్నాం. చెత్త సేకరణ వాహనాలను ఉదయం ప్రతి వార్డుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నాం. డంపింగ్ యార్డు నిర్మాణం కోసం పాలకవర్గంతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

# జీతం అక్కడ.. విధులు ఇక్కడ..




- ఆర్డర్లు లేవు.. ప్రభుత్వ అనుమతి ఉండదు
- సర్దుబాటు ఉత్తర్వులు అపహాస్యం
- జోరుగా ఉపాద్యాయుల అక్రమ డిప్యూటేషన్లు
- ఉన్నతాధికారుల అండ దండలతో ఉపాద్యాయుల సర్దుబాటు

**చింతపల్లి,1 ఏప్రిల్,ప్రభాతవార్త:** పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాద్యాయులను సర్దుబాటు చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులు అపహాస్యం అవుతున్నాయి. సర్దుబాటు చేసిన పాఠశాల తమకు అనుకూలంగా ఉంటేనే చేరినవారు కొందరైతే ,తమ అవసరానికి అనుకూలమైన ప్రదేశం కోసం నిబంధనలను తుంగలో తొక్కి మండలాలు దాటి వచ్చినవారు కొందరు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం ఉపాద్యాయ డిప్యుటేషన్‌ల ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారై ప్రభుత్వ ఉత్తర్వులను అపహాస్యం చేస్తుంది. డిప్యుటేషన్‌ల ప్రక్రియలో ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాద్యాయుల సర్దుబాటు చేస్తుంది. కానీ కొందరు తమకు అనుకూలంగా ఉంటేనే అక్కడ విధుల్లో చేరుతుండగా, మరి కొందరు తమకు అనుకూలమైన ప్రదేశం కోసం నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ డిప్యుటేషన్‌తో మండలాలు దాటి వస్తున్నారు. ఇంకొందరు ఇష్టంలేని ప్రదేశానికి వెళ్లడానికి ససేమిరా అంటూ పాత పాఠశాలలో కొనసాగుతున్నారు. దీంతో విధులు ఒకచోట, జీతం ఒక చోట అన్నట్లుగా మారింది ఉపాద్యాయుల డిప్యుటేషన్ వ్యవహారం. ఇదిలా ఉంటే అసలు విద్యాశాఖే విద్యార్థుల అవసరాల కోసం కాకుండా ఉపాద్యాయుల కోరికమేరకు బదిలీల ఉత్తర్వులు ఇచ్చారనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులల ప్రమేయం, ఉన్నతాధికారుల అండదండలతో ఉపాద్యాయుల సర్దుబాటు ప్రక్రియను ప్రభావితం చేస్తున్నట్లు అన్ని వర్గాల్లో వినిపిస్తున్న టాక్. దేవరకొండ మండలం కమలాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాద్యాయురాలిగా విధులు నిర్వహించే కల్పన డిప్యుటేషన్ పేరుతో ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా చింతపల్లి మండలం కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారు. అదే మండలం శాకవెల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాద్యాయురాలిగా విధులు నిర్వహించే సుష్మను పోలేపల్లి రాంనగర్ ప్రాథమిక పాఠశాల అసిస్టెంట్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీరు చింతపల్లి మండలంలో విధుల్లో ఉంటారు. చింతపల్లి మండలంలోనే ఉపాద్యాయుల శాతం అధికంగా ఉందని మండల విద్యాధికారి చెప్పే మాటలు నిజమైతే, సరిపడా స్టాఫ్ ఉండగా, డిప్యుటేషన్‌పై ఇక్కడికి ఎందుకు వస్తున్నారు..కాలక్షేపం చేయడానికా..అనే ప్రశ్న తలెత్తుతోంది. అక్కడ పోస్టింగ్‌ఉండి ,ఇక్కడ పని చేస్తే అక్కడ విద్యార్థులకు నష్ట జరగదా..ఇందంతా ప్రజాధనం వృధా చేయడానికా లేక ఉన్నతాధికారుల ఆదేశాలతోనే జరుగుతుందా అనే అనుమానాలు కలుగుతు న్నాయి. పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేస్తే అక్కడికి వెళితే తలనొప్పని కొందరు సుముఖంగా లేరని, ఉత్తర్వులు కాకుండా అధికారుల మౌఖిక ఆదేశాలు ,పైరవీలతో పని చేస్తున్నవారూ ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి సర్దుబాటు ఆర్డర్ పొందినవారు ఎక్కడ పని చేస్తున్నారు, ఎందరు రిపోర్టు చేశారనే రికార్డులు సక్రమంగా లేవని తెలుస్తోంది. అసలు మౌకిక ఆదేశాలతో వారిని ప్రధానోపాద్యాయులు ఎలా చేర్చుకుంటున్నారన్నదే ప్రశ్న కూడా తలెత్తుతోంది. జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు లేకుండా తాత్కాలిక డిప్యుటేషన్‌పై పని చేస్తున్న ఉపాద్యాయుల డిప్యుటేషన్‌లను వెంటనే రద్దు చేసి, వారి పూర్వపు పాఠశాలలో విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల ప్రమేయం, ఉన్నతాధికారుల అండదండలతో ఉపాద్యాయులు వారికి నచ్చినచోట విధులు నిర్వహిస్తున్నారు.

### ఎంఈవో వివరణ:



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే డిప్యుటేషన్‌లపై ఉపాద్యాయులను విధుల్లోకి తీసుకోవడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి డిప్యుటేషన్ పై పని చేస్తున్న ఉపాద్యాయులు ఉన్నట్లయితే ,అట్టి డిప్యుటేషన్‌లను రద్దు చేసి వారి పూర్వపు పాఠశాలలో విధులు నిర్వహించడానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది ఉపాద్యాయులను వెనక్కి పంపడం జరిగింది. వారు వచ్చిన పాఠశాలలో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా వారిని మళ్లి ఆ పాఠశాలకు పంపుతాం.

# కర్షకుల కన్నీటి వ్యథ

- తుప్పు పట్టి ఊడిపోయిన భీమలింగం కాలువ గేట్లు
- నీటిలో తేలాడుతున్న పంట చేన్లు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

**వలిగొండ, ప్రభాతవార్త :** అధికారుల అలసత్వం … నేతల నిర్లక్ష్యం పుణ్యమా అంటూ చేతికొచ్చిన పంట చేనులు నీటిలో తేలి యాడుతున్నా కనికరం చూపే నాధుడే కరువయ్యాడు. నిన్నటి వరకు సాగునీరు విడుదల చేయక పంటలు ఎండిపోతే … నేడు గేట్లు ఊడిపోయిన ఉన్న ఆడప దడప పంటలు నీటి పాలు అయ్యాయి. వలిగొండ మండలం సంగెం గ్రామం వద్ద గత ఆరు దశాబ్దాల కిందట భీమలింగం కాలువను ఏర్పాటు చేశారు. వాస్తవంగా ఈ ప్రాంతంలో వనరులకు పెద్ద దిక్కు హైద్రాబాద్ మూసి నది నీరే. హైద్రాబాద్ నుంచి వచ్చే మూసి వరద నీరు భీమలింగం కాల్వ ద్వారా వలిగొండ, ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని గొలుసుకట్టు చెరువులకు నీరు చేరుతుంది. ఇలా చేరిన నీటితోనే సుమారు 50 గ్రామాల్లోని రైతులు వరి పంటలను సేద్యం చేసుకుంటున్నారు. కాగా భీమలింగం కాల్వ వద్ద ఏర్పాటు చేసిన గేట్లు తుప్పు పట్టి ఊడిపోయి ఏండ్లు గడుస్తున్నా అటువైపు కన్నెత్తి చూసిన నాధుడే లేకపోవడంతో మూసి వరదలకు గేట్లు కొట్టుకుపోయాయి. దీంతో వచ్చిన నీరు వచ్చినట్లే వృధాగా ప్రవహిస్తుంది. ఫలితంగా చేతికి అంది వచ్చిన పంటలు కోసుకోకుండా నీటిలోనే తేలి ఆడుతున్నాయి. దీంతో ఆరుగాలం చెమట ఒడ్చి పండించిన పంటలు కళ్ళదుటనే నీటిలో తేలాడుతున్నాయి. కోతకు రాకుండా వరద నీరు ప్రవహిస్తున్నా అధికారులు కనికరం చూపకపోవడంతో కళ్ళ ఎదుటనే నీటిలో తెప్పల తేలాడుతున్నాయి. ఇంతటి సమస్యల సుడిగుండం నడుమ కొట్టుమిట్టాడుతున్న కర్షకుల కన్నీళ్ళు తుడవడానికి పాలకులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోకపోతుండడంతో స్థానిక వ్యవసాయ రైతు కుటుంబాలు దుమ్మెత్తి పోస్తున్నారు. వాస్తవంగా భీమలింగం కాలువను రజకర్ల పరిపాలనలో ఏర్పాటు చేశారు. ఈ కాలువ పొద్దుటూరు, నాతల్లపల్లి, అక్కనపల్లి, వెలువర్తి, మొగిలిపాక, తుర్కపల్లి, ఆరూరు, లోతుకుంట, నరసాయగూడెం, పాలడుగు, లింగరాజుపల్లి, దుప్పల్లి, మల్లపల్లి తదితర గ్రామాల్లోని గొలుసుకట్టు చెరువుల ద్వారా వ్యవసాయ రైతులకు గత దశాబ్దాల కాలం నుంచి సాగునీరు లభిస్తుంది. పంటలు చేతికి అందే దశలో తుప్పు పట్టి ఊడిపోయిన గేట్లను యుద్ద ప్రాతిపదికన మీద మరమ్మత్తులు చేపట్టి మూసి వరద నీరు రాకుండా ఏర్పాటు చేస్తే కళ్ళుదటనే మూసి వరద ప్రవాహంలో తేలి యాడుతున్న విధారకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలియ. పంటలను కోసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యుద్ద ప్రాతిపదికన మీద భీమలింగం గేటు వద్ద తుప్పు పట్టిన గేట్లను మరమ్మత్తు పనులు చేపట్టి కన్నీటి నడుమ నలిగిపోతున్న అన్నదాతలకు ఏ మేరకు బాసటగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.











# సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

సామాజిక అసమానతలతో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య, ప్రధానకార్యదర్శి బి.నాగరాజు, స్టీరింగ్ కమిటి సభ్యులు దైద సత్యంలు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌భవన్‌లో జరిగిన మిర్యాలగూడ ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ కమిటి నూతన కార్యవర్గానికి కన్వీనర్‌గా దైద శ్రీనివాస్(న్యాయశాఖ), అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయకార్యదర్శి పోలేపాక సురేందర్, మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్‌గా ఉబ్బపల్లి శంకర్‌లు నియమితులైన సందర్భంగా వారికి నియామక పత్రాలను అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు జగన్, జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, కార్యనిర్వాహక అధ్యక్షులు కత్తుల జగదీశ్వర్, నాయకులు కత్తుల సూర్యనారాయణ, ఉబ్బపల్లి కాశయ్య, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల మల్లేశంలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అశయ సాధన కొరకు విద్యతోనే సర్వస్వం విజ్ఞానమని, అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను, సామాజిక రుగ్మతులను రూపుమాపేందుకు కుల, ఉద్యోగ సంఘాలు



పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు పెరుమాళ్ల కుమారి, అంబ్కేదర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భాస్కర్, కొమర్రాజు వెంకన్న, దైద రాందాస్, సందీప్, శరత్‌కుమార్, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ

మిర్యాలగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



గ్రామాలలో వ్యవసాయ పనులు ముగిసినందున కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు. మిర్యాలగూడ మండలంలోని బి.అన్నారం గ్రామంలో సోమవారం చెరువు పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత సమయంలో నిర్ధారిత కొలతలు ప్రకారం పనులు చేపట్టి గరిష్ట వేతనం పొందాలన్నారు. అర్థిక సంవత్సరం ప్రారంభమైనందున జాబ్‌కార్డుదారునికి పని కోరిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం 6గంటకే పని ప్రదేశానికి చేరుకోవాలన్నారు. చెరువు పూడికతీయడంతో భూగర్భజలాలు పెరగడంతో పాటు, అ మట్టిని పొలాల్లోకి తరలించుకోవాలన్నారు. అనంతరం వననర్సరీని పరిశీలించారు. అయన వెంట సాంకేతికత సహాయకులు పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి బంటు మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బైరం శాంతికుమారిలున్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలో వననర్సరీ మొక్కలను ఎంపిడిఓ శేషగిరిశర్మ పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ వననర్సరీలో చనిపోయిన మొక్కలస్థానంలో ఖాళీ బ్యాగులను విత్తనాలనారుతో నింపాలని, మొక్కల సంరక్షణకు సెట్‌నెట్ ఏర్పాటు చేయాలన్నారు. అయన వెంట పంచాయతీకార్యదర్శి వెంకటరమణ, ఫీల్డ్‌అసిస్టెంట్ అస్మాబేగంలున్నారు.

# పద్య సాంఘిక నాటకాలు యువతలో చైతన్యం నింపాలి

## మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త






పద్య సాంఘిక నాటకాలు యువతలో చైతన్యం నింపాలని మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. అదివారం స్థానిక మినీరవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతికశాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన నందిని నాటకోత్సవాల్లో భాగంగా మూడవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అర్డీఓ శ్రీనివాస్‌రావు హాజరై జ్యోతిని వెలగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంతరించిపోతున్న కలలకు జీవనం పోస్తున్న ఈ నాటకోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రాబోయే తరానికి నాటకాలపై అసక్తిని పెంపొందించేలా మంచి కథ కథనాలతో జనం మధ్యకు తీసుకరావాలన్నారు. కలల పట్ల అసక్తి పెంపొందించే విధంగా తోడ్పడాలన్నారు. నాటికల ప్రదర్శన అనంతరం కళాకారులకు కమిటి వారిచే ప్రశంసాపత్రాలు పారితోషికం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు, ప్రధానకార్యదర్శి పులి కృష్ణమూర్తిశర్మ, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మినారాయణశర్మ, గ్యార సాయిలు, అర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచారకార్యదర్శి మామిడాల ఉపేందర్, శ్రీనివాస్‌వర్మ, రామలింగాచారి, యడ్ల వెంకటేశ్వర్లు, రాఘవయ్య, శ్రీనివాస్‌రావు, మిర్యాలగూడ సంస్కృతి కళాశా కేంద్రం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅనంత పద్మనాభస్వామివారి విగ్రహానికి రంగులు

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఉన్న శ్రీఅనంత పద్మనాభస్వామివారి విగ్రహానికి వరంగల్‌కు చెందిన తూములూరి వేణుగోపాల్‌రావు రేఖాదేవి దంపతుల సహకారంతో సోమవారం నూతన రంగులు వేయించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణరావు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,1ఎప్రిల్,ప్రభాతవార్త:



రైతులకు మద్దతు ధర అందించేందుకు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకెపి ఏపిఎం ఎస్.అశోక్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్ద దేవులపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంటియు 1010 రకం ధాన్యం సాగు చేసిన రైతులు ప్రభుత్వ నిబంధనలను పాటించి,మద్య దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి ఏ గ్రేడ్ రకం రూ.2203 సాధారణ రకం 2183లకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసంఘాల అధ్యక్షులు భాగ్యమ్మ,యశోధ,మాధవి, సిసిలు దేవ్‌సింగ్, మురళి, హేమా నాయక్,మార్కెటింగ్ సిఆర్‌పి రేణుక, కొనుగోలు కమిటి సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధులపై అవగాహన కలిగియుండాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



పిఓ, ఎపిఓలు ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ అర్డీఓ, సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నియమావళిపై సోమవారం పట్టణంలోని కెఎన్ఎం డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడుతూ పోలింగ్ విధులపై అవగాహన కలిగి ఉండడం ద్వారా ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ట్రైనీలు బాలాజీనాయక్, జవాహర్లాల్, గుడిపాటి కోటయ్యయాదవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# బిఅర్ఎస్ మండల అధ్యక్ష పదవీకి రాజీనామా

మిర్యాలగూడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కూరాకుల చినరామయ్య తెలిపారు. సోమవారం మాజీమంత్రి కుందూరు జానారెడ్డితో తనకున్న 40ఏళ్ల రాజకీయ అనుబంధం దృష్ట్యా బిఅర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న జానా తనయుడు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.

## కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు మేలు

పెన్‌పహాడ్,1ఎప్రిల్,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు మేలు జరుగుతుందని ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర లభించాలంటే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సూచించిన నిబంధనలు పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి ,విక్రయించాలని తెలిపారు.ధాన్యాన్ని విక్రయించే రైతులకు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర లభిస్తుందని అన్నారు.రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణ సందీప్,ఏఈవో గోపి,



పిఏసిఎస్ సీఈవో సోమల నాయక్, పంచాయతీ కార్యదర్శి శివ నాయక్,సబ్బంది లక్ష్మణ్,ఒగ్గు సైదులు,రైతులు కొండ శంకరయ్య,దండంపెల్లి సైదులు,హామాలి మేస్త్రీ భూక్యా జగపతి,ఒగ్గు వెంకన్న, ఒగ్గు రవి,మామిడి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపిడివో హరిసింగ్ నాయక్

మోతే,1ఎప్రిల్,ప్రభాతవార్త:

ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో హరిసింగ్ నాయక్ తెలిపారు.సోమవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని మామిళ్లగూడెంలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు.రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర



పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకయ్య, ఏఈఓ ప్రియాంక,సంఘబంధం సభ్యురాలు,నిర్వాహకులు పిచ ్చమ్మ ,రమ ణమ్మ,శ్రీనివాస్,సామ ప్రభాకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




మెతే, పెన్‌పహడ్, సూర్యపేట,ఆత్మకూర్,

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్,1ఎప్రిల్,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గుండ్ల సింగారం ,దిర్శనపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2203, బి గ్రేడ్ రూ.2183లను పొందాలని,ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి కొనేగోలు నిర్వహణ దారులకు సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సునీత,మండల వ్యవసాయ అధికారి మురళి, ఆర్ఐ ప్రసాద్,ఎపిఎం కర్ణాకర్, సిసి ముత్తయ్య, సరస్వతి,కొనుగోలు నిర్వాహకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సుస్థిరత అభివృద్ధి నరేంద్ర మోడీతోనే సాధ్యం

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు,.. అబద్దాల హామీలు**

**కాంగ్రెస్‌లో సిఎం పదవి కొట్లాటే తప్ప అభివృద్ధి ఊసే ఉండదు**

**నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలి**


హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

దేశంలో సుస్థిరత అభివృద్ధి అందించే ప్రభుత్వం నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత ్వమని నల్లగొండ ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ బిజెపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాదరణ పొంది ప్రపంచంలోనే పేరుగాంచిన పిఎం నరేంద్ర మోడీ అన్నారు. గతంలో భారతదేశం ఏమిటి ప్రస్తుతం భారతదేశానికి వచ్చిన పేరు ప్రఖ్యాతులు నరేంద్ర మోడీ పాలనతోనే సాధ్యమైంద న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచి ్చన ఆరు హామీలు అబద్ధాల పుట్టగా అభివర్ణించారు. ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు జిరాక్స్ కేంద్రాల చుట్టు ప్రదక్షణ చేసే పరిస్థితి రాష్ట ్టంలో నెలకొందన్నారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ఉన్నా ఎండిపోతున్న రైతుల పొలాలకు నీరు అందించలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాం గ్రెస్ పాలనలో సిఎం కుర్చీ కోసం కొట్లాటే తప్ప ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే పరిస్థితి నేతలకు ఉండదన్నారు. బిఆర్ఎస్‌పార్టీకి రాష్ట్రంలో ఎంపి పదవికి పోటీ చేసే అభ్యర్థులే లేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి నాయకులు అంబల్ల నరేష్‌గౌడ్, నాయకులు అంజి యాదవ్, ఇంటి రవి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



## పశువులకు వ్యాధి నివారణ టీకాలు

పెన్‌పహాడ్,1ఎప్రిల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్ద సీతారాంతండ, నారాయణ గూడెం గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం వేశారు. ఇందులో భాగంగా 153 పశువులకు ఉచితంగా టీకాలు వేసినట్లు మండల ఇన్చార్జ్ పశు వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన టీకాల పంపిణి ఆవశ్యకతను రైతులకు వివరించారు.ప్రతి పశువుకు చెవిపోగు వేసి ఆ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వల్ల ముందు రోజుల్లో ఇంకా ఎక్కువ సేవలు అందుతాయని,ప్రతి రైతు తమ పశువులకు చెవి పోగులు వేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది విఎల్‌వో శ్రీనివాస్‌రెడ్డి, జుబైర్ , గోపాల మిత్రలు,వెంకన్న,నగేష్,సైదులు,సైదయ్య పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు

పెన్‌పహాడ్,1ఎప్రిల్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జయరాం ప్రింటర్స్ ఆవరణలో జయరాం ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని కుమ్మర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంఘం రవీందర్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటసారులకోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన జయరాం ఫౌండేషన్ చైర్మన్‌ను అభినందిస్తూ ముందుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు.ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందకు తన తాతయ్య అయిన పోలీస్ ఆఫీసర్,స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయనీలకంఠం రామకృష్ణయ్య,నాయనమ్మ జోగమ్మల జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందుకు సహకరించిన దండ



వెంకట్‌రెడ్డి,సురిగి సైదులుగౌడ్,ఎం.బాబు, దాసరి కోటయ్య మామిడి దుర్గయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దండ వెంకట్‌రెడ్డి, నీలకంఠం శ్రీను,చిన్నారులు నీలకంఠం వీరేంద్రనాథ్,నీలకంఠం లీలావతి ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

మోతే,1ఎప్రిల్,ప్రభాతవార్త:

బారాస మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు జన్మదిన వేడుకలు సోమవారం మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సైదులుకు మాజి ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వర్ రావు,మాజి సర్పంచ్ శంకర్ నాయక్, మండల నాయకులు దిలీప్ కుమార్, దేవ్లా నాయక్,మాజి సర్పంచ్ కోటేష్,సాజ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

### - ఆర్డీవో శ్రీనివాసులు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాలో ఎటువంటి ఇబ ్బందులు లేకుండా చూడాలని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. సోమవారం మున్సిపాల్టీ పరిధిలోని 6, 8 వార్డుల్లో కొనసాగుతున్న పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతున ్నందున భూగర్భ జలాలు అడుగంటి నీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందన్నారు. మంచినీటి సరఫరా పైప్‌లైన్లు, చెడిపోయిన బోరింగ్‌లు, మోటార్ల మరమ ్మతులను తక్షణమే చేపట్టాలన్నారు. అవసరమైతే వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ అశోక్‌రెడ్డి , ఏఈ స్వాతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అత్యవసర విభాగాల సిబ్బందికి పోస్టల్ సౌకర్యం

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండాగే

భువనగిరి ప్రభాతవార్త:

పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ రోజున విధులు నిర్వహించే అత్యవసర విభాగాల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. సోమవారం అత్యవసర విభాగాలైన విద్యుత్, ఆర్టీసీ, మెడికల్, ఐర్, మీడియా, బీఎస్ఎన్ఎల్, సివిల్ సప్లైయ్ తదితర శాఖల నోడల్ అధికారులతో ఆయన సమావేశమై, ఎన్నికల కమీషన్ పోలింగ్ రోజున విధులలో ఉండే అత్యవసర విభాగాల సిబ్బందికి ఫామ్ 12 డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని, 12 డి ద్వారా వారి వివరాలతో ఓటర్ ఐడి కార్డు, పోలింగ్ విధులతో ఉన్నట్లు ధృవీకరణ పత్రము వారి నుండి ఏప్రిల్ 18 నుండి 23 తేదీలోగా తీసుకొని జిల్లా ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శేఖర్ రెడ్డికి అందించాలని తెలిపారు. నంతరం వారు ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు వేస్తారో ఆ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి పంపడం జరుగుతుందని,



అనంతరం వారు మే 5వ తేదీ నుండి 8వ తేదీలోపు సంబంధిత నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు వేయవచ్చునని తెలిపారు. అత్యవసర విభాగాల నోడల్ అధికారులు తమ పరిధిలో పనిచేసే వారికి ఇట్టి విషయాలపై అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల గడ్డపై కమ్యూనిస్టు జండా ఎగురాలి

## -బీజేపీని గద్దె దించేందుకు ముందు ఉండాలి
## -సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు-ఎంపీ అభ్యర్థి జాంగిర్

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కలిగిన భోనగిరి పార్లమెంటు ప్రాంతం ఏ ఊరు వెళ్లిన కమ్యూనిస్టు జెండాలు అమరవీరుల స్తూపాలు కనిపిస్తాయని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, భువనగిరి పార్లమెంటు పార్టీ అభ్యర్థి ఎండి.జాంగిర్ అన్నారు. సోమవారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో లక్ష్మీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ.. ఎంతో పోరాట చరిత్ర కలిగిన ఈ ప్రాంతం డబ్బులు చూసి ఓట్లు వెయ్యడం కాదు వ్యక్తులను చూసి వారు చేసిన ప్రజా పోరాటాలు చూసి ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. దేశంలో బీజేపీ పార్టీని గద్దె దించే విధంగా ప్రతి ఒక్కరూ ముందుండాలని కోరారు. బీజేపీ ప్రమాదాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఒక్కరు ముందు ఉండాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సీటు అయిన పోటీ చేయాలనే ఉద్దేశంతో భోనగిరి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్యాగాలకు పుట్టిన ఆలేరు ప్రాంతం



ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచిన చరిత్ర ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఉంటుందని గుర్తు చేశారు. గతంలో జోహార్ లాల్ నెహ్రూ కన్నా రావి నారాయణరెడ్డికి ఈ ప్రాంతంలో ఓట్లు అధికంగా పడ్డాయని తెలిపారు. ప్రతి ఒక్క సీపీఎం కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి స్తుతి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మంగ నర్సింలు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు పోశెట్టి మధ్యపురం రాజు, మండల కార్యదర్శి శ్రీశైలం, జాంగిర్, దుపటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ అవినీతి వల్లే రాష్ట్రంలో కరువు

తుర్కపల్లి ప్రభాతవార్త:



కేసీఆర్ ప్రభుత్వము అవినీతి నాణ్య లేని ప్రాజెక్టులు కట్టడం వల్లే నేడు రాష్ట్రంలో నీటి కొరత సమస్యలు తలెత్తాయని, ఎన్నడూ రైతుల సమస్యలను పట్టించుకోని, ఫామ్ హౌస్‌లో మొద్దు నిద్రలో ఉన్న కేసీఆర్ నేడు రైతులను ముంచి రైతులను పరామర్శించడం విడ్డూరంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు 6 గ్యారంటీలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు హామీలు నెరవేర్చగా ప్రజలను మోసం చేసిందని, నీరు లేక ఎండిపోయిన వారికి ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఆమోదించాలంటే భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు యట పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్, మండల అధ్యక్షులు భానోత్ శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎడుముళ్ల ఆంజనేయులు, ఆకుల రమేష్, ఆకుల సైదులు, రమేష్ నాయక్, సాయికుమార్, మేకల పండు, పాముల రాంచంద్రం, రగుల శేఖర్, సురేష్ నాయక్, నవీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండల కేంద్రంలో సబ్ మార్కెట్ యార్డులో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో నిరంజన్ వలి సోమవారం ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రైతులు నాణ్యతమైన ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. నీ కార్యక్రమంలో ఏపీఎం పకీరయ్య, మార్కెటింగ్ సూపర్వైజర్ శివకుమార్, ఏఈఓ మనిషా, సీసీలు వెంకటేశ్వర్లు, భాస్కర్, ఎమ్మెస్ అధ్యక్షురాలు లక్ష్మి, వివో అధ్యక్షులు పావని, అనిత, వివోఏలు శిరీష, శ్యామల, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:




చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చడానికి గట్టు నిఖిల్ ఫౌండేషన్ ద్వారా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని గట్టు నిఖిల్ ఫౌండేషన్ చైర్మన్ గట్టు తేజస్వి నిఖిల్‌ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు ఆకుల దేవయ్య, యువకులు సీతరాజు, మహాదేవుని భాను, లక్ష్మీకాంత్, భాస్కర్, శ్రీకాంత్, శ్రీను, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల కేంద్రంలో పిఏసిఎస్ వంగపల్లి ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంధ్యా, పిఏసిఎస్ సిబ్బంది నల్ల భద్రారెడ్డి, బండి బంగారి, రైతులు బాల్ద వెంకటయ్య, రేగు చంద్రయ్య, ఎదుల్ల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచితం పశు వైద్య శిబిరం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని గంగాపురం, బురుజుబావి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ.. పశువులతో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుమారుగా 300 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ యాకూబ్, విఏ ప్రవీణ్, గోపాలమిత్రలు గోవింద్ నరేశ్, శ్రీను, కృష్ణ శేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా విగ్రహమూర్తులకు గ్రామోత్సవం

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త





నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో ప్రతిష్ఠించన్ను విగ్రహమూర్తుల గ్రామోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈనెల 19, 20, 21 తేదీలలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ విగ్రహాలను తిరుపతి పట్టణంలో కృష్ణశిలలతో అత్యంత ఆకర్షణీయంగా మలిచిన కోదండ రాముడు, సీతామాత, లక్ష్మణ, అంజనేయ, జయ విజయుల విగ్రహాలు ఆదివారం రాత్రి పట్టణానికి చేరగా సోమవారం స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణ నుండి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై విగ్రహమూర్తులను ఉంచి మేళతాళాలతో కాషాయ జెండాలు చేతబూని జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ కమిటీ, పట్టణ పుర ప్రముఖులు, వివిధ వర్గాల ప్రజలు, మహిళలు, పాఠశాల విద్యార్థులు ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా నేరేడుచర్ల పట్టణం కోలాహలంగా మారింది.

# 104 ఉద్యోగులకు తక్షణమే జీతాలు చెల్లించండి

## - సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం 104 ఉద్యోగులకు తక్షణమే జీతాలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. సోమవారం ఆయన నేరేడుచర్లలో తెలంగాణ వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్మ రాజు వెంకటేతో కలిసి మాట్లాడుతూ 104 ఉద్యోగులు 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో అవస్థలు పడుతున్నారని అసలే ఔట్ సోర్సింగ్ కొలువు ఆపై చాలీచాలని జీతాలు, అది కూడా ప్రతినెల అందని జీతాలతో దుర్భర జీవనం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా జీతాలు అందడం లేదని ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటి వద్దకే వెళ్లి ఆరోగ్య సేవలు అందించిన 104 సంచార వైద్యశాలను గత ప్రభుత్వం అర్ధాంతరంగా మూసివేసిందని, ఒక్కొక్క వాహనంలో డ్రైవర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, సెక్యూరిటీ గార్డ్ పని చేసేవారని, వీరందరినీ పిహెచ్సిలు, యుపిహెచ్సిలు, డి ఎంహెచ్ఓ కార్యాలయాలకు, ఇతర ప్రభుత్వ శాఖలకు పంపించేశారని, 20 ఏళ్లయినా ఆ ఉద్యోగులను ఔట్సోర్సింగ్ ఏజెన్సీ పరిధిలోనే కొనసాగిస్తూ పనులు చేయించుకుంటున్నారని, వారికి ఆ పని తప్ప వేరే పనిరాదని, ఇట్టి విషయాన్ని గత ప్రభుత్వం మరిచిపోయిందని, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వారి బాధలు పట్టించుకొని తక్షణమే వారి బకాయి జీతాలు విడుదల చేయాలని ఆయన కోరారు.

# భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు కార్డును రెన్యువల్ చేసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులందరు శ్రామిక వెల్ఫేర్ బోర్డ్ కార్డు పొందాలని, కార్డు ఉన్నవారు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులు పొందాలంటే వెల్ఫేర్ బోర్డు కార్డు ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అన్నారు. కార్మికుల సంక్షేమంకోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు గాయపడిన భవన నిర్మాణ మేస్త్రీ కార్మికుడు పి.సుధాకర్‌కు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు బంక శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి దాసరి వినాయకరావు, కోశాధికారి ఎలియా,కంచుపాటి శ్రీను, ఇతర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఆర్డీవో శ్రీనివాసులు

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రైతులు ప్రభుత్వ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని పండించిన ధాన్యానికి నాణ్యమైన ధరను పొందాలని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి 17శాతం తేమ మించకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి బస్తాకు రూ.2203, సాధారణ రకానికి బస్తాకు రూ.2183లు ప్రభుత్వ మద్దతు ధర ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మందడి నాగార్జునరెడ్డి, వ్యవసాయ అధికారి స్వర్ణ, ఏపిఎం స్వరూపారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మల్లేశం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య, సెక్రటరీలు నరేందర్‌రెడ్డి, జనార్ధన్, రైతులు పాల్గొన్నారు.






భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు కార్డును రెన్యువల్ చేసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులందరు శ్రామిక వెల్ఫేర్ బోర్డ్ కార్డు పొందాలని, కార్డు ఉన్నవారు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులు పొందాలంటే వెల్ఫేర్ బోర్డు కార్డు ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అన్నారు. కార్మికుల సంక్షేమంకోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు గాయపడిన భవన నిర్మాణ మేస్త్రీ కార్మికుడు పి.సుధాకర్‌కు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు బంక శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి దాసరి వినాయకరావు, కోశాధికారి ఎలియా,కంచుపాటి శ్రీను, ఇతర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త



నల్లగొండలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆధ్వర్యంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ నాయకులు సోమవారం వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హుజూర్‌నగర్, మఠంపల్లి జడ్పిటిసిలు కొప్పుల సైదిరెడ్డి, జగన్‌నాయక్, పాలేటి రామారావు, నాయకులు నగేష్‌రాథోడ్, బెల్లంకొండ అమర్, తండు సాయిరాం గౌడ్, ములకలపల్లి రాంబాబు, చెవుల కవిత, వీరమల్ల సుందరయ్య, వెంకటేశ్వర్లు నాయక్, కోలా శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ జూకూరి సైదులు

నూతనకల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:



పార్లమెంటు ఎన్నిల నిబంధనలో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి డబ్బులు అక్రమ తరలింపును నివారించడం కోసం సోమవారం మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ జూకూరు సైదులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వారి వెంకట ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి,పోలీస్ సిబ్బంది విజయ్, వెంకన్న,రాము,తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన డీటీసీఎస్ హన్మంత్ శ్రీనివాస్‌గౌడ్

*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 1*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పెండ్లి పాకల చిన్న అడిశర్లపల్లి గ్రామాలలో సోమవారం నాడు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఓ ఎస్.వెంకన్నతో కలిసి డీటీసీఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటీపీఎస్ హన్మంత్ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు వరి సందర్భంగా డీటీసీఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులు ధాన్యం అమ్మడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ధాన్యంను ఆరబెట్టుకుని తీసుకరావాలన్నారు. భూమి పుస్తకము, ఆధార్‌కార్డు, బ్యాంకు పుస్తకము, జీరాక్స్ కాఫీలు తప్పనిసరిగా తేవాలని, అని కొనుగోలు చేసిన ధాన్యం ఎగుమతి అయ్యే వరకు రైతులదే పూర్తి బాధ్యత ఉంటుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, కార్యదర్శి పల్లా తిరుపతిరెడ్డి, సిబ ్బంది కె.పాపిరెడ్డి, నరేష్, లక్ష్మణ్, హరి, అంజి, రైతులు ఏరుకొండ రాము, మధు నాయక్, హర్య నాయక్, నారాయణ, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### -రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -డిఆర్ డిఏ పిడి నాగిరెడ్డి

*వేములపల్లి ప్రభాతవార్త:*

రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలను డిఆర్ డిఏ పిడి నాగిరెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగిలో వరి కోతలు పూర్తయిన ప్రాంతాలలో రైతులు సౌలభ్యం కోసం ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎపీఎం మహమ్మద్ నిజమోద్దీన్, సిసి రమణయ్యతో పాటు ఐకేపీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మొల్కపట్నంలో ఘనంగా గంగమ్మ జాతర

### గంగమ్మకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ పూజలు

*వేములపల్లి ప్రభాతవార్త:*



మండలంలోని మొల్కపట్నంలో యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి యాదవులు గంపలతో గంగమ్మ గుడి వద్దకు బయలుదేరి సోమవారం రాశిబోనం సమర్పించిన అనంతరం జంతు బలి నిర్వమించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ



సందర్భంగా నిర్వహించిన జాతరకు పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. గంగమ్మ జాతరలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ పాల్గొని గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధని శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ, అధ్యక్షులు మాలి కాంతారెడ్డి, పాదూరి కిరణ్ రెడ్డి, నాయకులు రావు ఎల్లారెడ్డి, పుట్టల శ్రీను, పేరెల్లి నగేష్, పెద్ద గొల్ల భారీ సైదులు, భారీ పాండురంగం, కొమ్మన బోయిన ఆంజనేయులు, జరిపోతుల సురేందర్, రాచూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో 4 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### -ప్రతి గింజను కొనుగోలు చేసి మద్దతు ధర అందిస్తాం

### -ఐకేపీ ఎంపీఎం అనూక్

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*

రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని మాడ్గులపల్లి ఐకేపీ ఎపీఎం అనూక్ అన్నారు. సోమవారం మండలంలోని ఆగా మోత్కూర్, చిరుమర్తి, పాములపాడు, గ్యారకుంట పాలెం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసి మద్దతు ధరను చెల్లిస్తామన్నారు. రైతులు ఐకేపీ కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం తీసుకొని రావాలన్నారు. ధాన్యంలో తాలులేకుండా అరబెట్టి తీసుకొని వచ్చి ఏ గ్రేడ్ ధన్యానికి క్వింటాకు రూ.2203, బి గ్రేడ్‌కు రూ.2183 మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి నాగయ్యతో పాటు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు హామాలీలు తదితరులు పాల్గొన్నారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ బిఎస్ లత

*తుంగతుర్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*



మండలంలోని వివిధ గ్రామాలల్లో ప్రారంభించి మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుంగతుర్తి, గోటిపర్తి, వెలుగుపల్లి, రావులపల్లి గ్రామాలల్లో నిర్వహించిన ఐకేపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బీమ్‌సింగ్, ఏపీఎం నర్స య్యగౌడ్, గిరి, నరసింహ, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను సన్మానించిన వైస్ ఎంపీపీ

*వేములపల్లి ప్రభాతవార్త:*



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో జరిగిన గంగమ్మ జాతరలో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్ఆర్)ను స్థానిక ఎంపీటీసీ, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు పాదూరి గోవర్ధిని, సీపిఐఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్‌ను వైస్ ఎంపీపీ దంపతులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, నాయకులు రావు యాల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన భువనగిరి ఎంపీ అభ్యర్థి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



అడ్డగూడూరు మండల ధ ర్మాం ంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మంద ల సామేలును కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం మర్యాద పూ ర్వకంగా కలిసారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్ల మెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ నుండి అత్యధిక మెజార్టీతో గెలుస్తామని, మీ గెలుపుకు కృషి చేస్తానని, నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్ వ్యవసాయ క్షేత్రంలోని వరి పొలాలను వీక్షించి, బిక్కేరు వాగుపై నిర్మిస్తున్న చెక్ డాం పనులను పరిశీలించారు.

## కనుల పండువగా బొడ్రాయి వార్షికోత్సవం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని శీతలమాత నాభిశిల(బొడ్రాయి) ఆరవ వార్షికోత్సవం సోమవారం కనుల పండువగా జరిగింది. తెల్లవారు జాము నుండే పట్టణంలోని నలుమూలల నుండి మహిళలు వేల సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి పెద్ద ఎత్తున జలాభిషేకాలు జరిపి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆవుల రామా రావు, పైడిమర్రి వెంకటనారాయణలు మాట్లాడుతూ.. కోదాడ పట్టణంలో గత ఆరు సంవత్సరాలు క్రితం బొడ్రాయి పున: ప్రతిష్టించిన నాట నుండి పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. మండుటి ఎండను సైతం లెక్కచేయకుండా వేల సంఖ్యలో మహిళా మణులు పాల్గొని అమ్మవారి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున్న ప్రతిష్ట కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

మునగాల, ప్రభాతవార్త :



మండలంలో గల మునగాల కింద కీదవారిగూడెం మధ్యలో గణపపురం గ్రామం వద్ద గల బ్రిడ్జి నిర్మాణం ఆర్ అండ్ బీ అధికారులు పనులు చేపడుతున్నారు. ఇట్టి బ్రిడ్జి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటించాలని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. కొన్ని దశబ్దాలుగా మునగాల నుంచి కీతవారిగూడెం పోయే ప్రజానీకానికి ఏ మాత్రం వర్షాలు, వరదలు వచ్చిన ప్రజలు ప్రయాణానికి ఆటంకం కలిగేదని, సీపీయం పార్టీ ఈ ప్రాంత ప్రజానీకం పోరాట ఫలితంగా గణపవరం వాగుపై బ్రిడ్జికు నిధులు మంజూరై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారని నఅన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కొక్కిరేణి గణపవరం, సీపీయం పార్టీ గ్రామ కార్యదర్శులు నందిగామ సైదులు, చందా వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

మునగాల ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకేళ్తే గ్రామానికి చెందిన తూముల వీరస్వామి గడ్డివాము నిప్పు అంటుకొని 300 మోపులు గడ్డి దగ్ధం అవ్వడం జరిగింది. పశుగ్రాసం కొరత లేకుండా ఉంచిన గడ్డి దగ్ధం కావడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు దీని విలువ రూ.30వేలు చేస్తుందన్నారు. ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో మంటలు అర్పడం జరిగింది. స్థానికులు కూడా మంటలు ఆర్పేందుకు సహాయం అందించడం జరిగింది.

# బయోమెట్రిక్‌తోపాటు ఐరిష్ విధానాన్ని అమల్లోకి తేవాలి

- యల్క సోమయ్యగౌడ్

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త



భవన నిర్మాణరంగంలో పని చేస్తున్న అనేక మంది కార్మికులు వేల్ఫేర్ బోర్డు కార్డులను కొత్తగా లేదా రెన్యువల్ చేసుకునే సమయంలో వేలిముద్రలు పడక కార్డు పొందలేక పోతున్నారని దీనివల్ల కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలకు వారు దూరమవుతున్నారని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు ఉప్పతల నరేష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పని చేసే కార్మికులు తమ పనివల్ల చేతివేళ్ల వేలిముద్రలు అరిగిపోయి సంక్షేమ బోర్డ్ కార్మిక కార్డును పొందే బయోమెట్రిక్ వేలి ముద్రలు మీ సేవాకేంద్రాలలో పడక ఇబ్బందులు పడుతున్నారని దీనివల్ల కార్మికులకు అందాల్సిన బీమా, ఇతర సంక్షేమ పథకాలు అందక నష్టపోతున్నారని ప్రభుత్వం వేలిముద్రలతో పాటు ఐరిష్ విధానం (కంటిచూపు నమోదు)తో నమోదు చేసుకునేలా అవకాశం భవన నిర్మాణ కార్మికులకు కల్పించాలని ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్య క్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, కోశాధికారి కంచుపాటి రాంబాబు, షేక్ ముస్తాఫా, తమ్మిశెట్టి రాములు, పల్లపు రామకృష్ణ, ఉప్పతల వెంకన్న, ములకలపల్లి పద్మ, ఉప్పతల రామకృష్ణ, సూర్యనారాయణచారి, నాగేశ్వరరావు, రాకేష్, రోజమ్మ, చిన సైదులు, అక్బర్, షేక్ మీరా, తిరపయ్య, రాజు పాల్గొన్నారు.

# త్రాగు, సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి ఉత్తమ్ సహకారంతో లిఫ్ట్ పునరుద్ధరణ పనులు
- గుండెబోయినగూడెం లిఫ్ట్ పనులను పరిశీలించిన నాయకులు
- ఎత్తిపోతలతో చివరి ఆయకట్టుకు సాగునీరు
- ఎంపిపి గోపాల్, జడ్‌పిటిసి బుజ్జి మోతీలాల్, యన్‌వి.సుబ్బారావు

పాలకవీడు ఏప్రిల్ 1 ప్రభాతవార్త



కృష్ణానదిపై గుండెబోయినగూడెం వద్ద రూ.118.70 కోట్ల అంచనాతో నిర్మాణం చేపడుతున్న ఎత్తిపోతల పథకం పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు పరిశీలించారు. జాన్ పహాడ్ మేజర్ చివరి భూములకు నీరందించాలనే లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులు గత కొంతకాలంగా నిలిచిపోయాయి. ఈ పథకం పూర్తయితే త్రాగు, సాగు నీరంది ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయని, స్థానిక నాయకులు, రైతుల విజ్ఞప్తితో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుండెబోయినగూడెం వద్ద ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో పథకం ఉద్దేశ్యాన్ని, అంచనా విలువను డీఈ వారికి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఎత్తిపోతల పథకం నిర్మాణ ప్రదేశానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని తీసుకొచ్చి స్థానిక రైతులతో కలిసి చర్చించి మరికొన్ని గ్రామాలకు ఈ పథకం చేకూరేలా మంత్రితో చర్చిస్తా మని నాయకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు, బాధ్యతలు పారదర్శకంగా ఉండాలి

-జిల్లాలో మొదటి రోజు శిక్షణకు **1188** మంది హాజరు

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

ప్రభాతవార్త సూర్యాపేట:



జిల్లాలో ఎన్నికల విధులు, బాధ్యతలు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు. సోమవారం సూర్యాపేట సెగ్మెంట్ సంబంధించిన పీఓ, ఏపీఓలకు స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్‌లో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన శిక్షణా తరగతుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సిబ్బంది విధులు, బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈవిఎం యంత్రాల పనితీరుపై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పీఓ, ఏపీఓలకు ఎన్నికల రోజు నిర్వహించే విధివిధానాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటలో పాల్గొన్నారు. నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లో 1416 మంది పీఓ, ఏపీఓలకు గాను మొదటి రోజు 1188 మంది హాజరు అయ్యారని, మొదటిరోజు హాజరు కానీ 228 మంది సిబ్బంది రెండో రోజు శిక్షణా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని, లేని యెడల చర్యలు తీసుకోబడునని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్‌డిఓ వేణు మాధవ్, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, డిఏఓ జి.శ్రీధర్ రెడ్డి, ఎన్నిక సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీజేపీ బలోపేతం

-కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ క్రమానుగతంగా బలోపేతం అవుతుందని పార్టీ విధానాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోదాడ నియోజకవర్గ పరిధిలోని నడిగూడెం మండలానికి చెందిన ఎన్నారై బండారు కవిత అమరేందర్ రెడ్డి పార్టీలో చేరారు. ఆమెకు పార్టీ కండువా కప్పి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ రోజురోజుకు బల పడుతుందని, బీఆర్ఎస్ కాంగ్రెస్ విధానాలతో ప్రజలు విసిగి పోయారని బీజేపీ పాలనను కోరుకుంటు న్నారన్నారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమలో బీజేపీ నాయకులు నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, కనగాల నారాయణ, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ రెండు లక్షల స్వాధీనం

కట్టంగూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విజయవాడకు చెందిన కురుమంచి హనుమంతరావు హైదరాబాద్ నుండి విజయవాడ వైపు కారులో వెళ్తుండగా కట్టంగూరు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా హనుమంతరావు వాహనంలో రెండు లక్షలు లభించగా వాటిని స్వాధీనం చేసుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు ఎస్ ఐ ఎన్ శ్రీను తెలిపారు ఈ తనిఖీలలో ఎస్ఐ అఫ్జల్ అలీ సిబ్బంది రామలింగయ్య సత్యనారాయణ మల్లేష్ నరహరి సైదులు ఉన్నారు

# కన్నుల పండుగగా వెంకటేశ్వరుడి కళ్యాణ మహోత్సవం









**మేళ్లచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి, అహోబిళ రామానుజ జీయర్‌స్వామిల సారథ్యంలో ప్రత్యక్ష పర్యవేక్షణలో 26వ కళ్యాణ బ్రహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారి అమ్మవారి కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా సాగింది. తొలుత శ్రీవిశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, స్వామి వారి అమ్మవార్లను పలు రకాల పూలమాలలతో విశేష అలంకరణ, పట్టు వస్త్రముల సమర్పణ, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, మహా నీరాజనములు, మహా హారతులు, పల్లకీసేవలు, మేళతాళముల భజన కోలాటముల వేదపండితుల మంత్రపఠనములతో భక్తుల గోవిందనామస్మ రణ మధ్య కళా్యణ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నూతన పంచాంగమును జీయర్‌స్వామి, అహోబిళ స్వామివారు ఆవిష్కరించారు. సుమారు 20 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రా మేశ్వరరావు శ్రీకుమారి, వినోదరావు భార్గవి, రంజిత్‌రావు రాజిత, రాములరావు మేఘన, శ్యాములరావు ఐశ్వర్య , మునగాల రామమోహన్‌రావు అరుణ, ఎరబెల్లి మురళీధర్‌రావు పటేల్, సుధాకరరావు, బాబూరావు, శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాథరావు, లక్ష్మినారాయణ, రాజగోపాల్, శ్రీదేవి, హిమబిందు, ముడు ంబై శ్రీమన్నారాయణాచారు ్యలు, నర్సింహాచార్యులు, భట్టర్ స్వామి, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జీయర్ స్వామి వారి శిష్యబృందం, అనేక మంది వేదపండితులు, పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఈవిఎంలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**



**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల ఈవిఎం యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు గాను 1052 ప్రిసైడింగ్ అధికారులకు, 1054 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ముఖ్యంగా ఈవీఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, ఈవీఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్‌లో 7 సెకన్‌లలో వచ్చే స్లిప్స్‌పై అవగాహన పొందాలని, పోలింగ్‌కు ముందు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం-7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజు ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్‌లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఫామ్ 17-సిలో పోలింగ్ వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. చూపులేని దివ్యాంగ ఓటర్లు సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్ 14-ఏ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, మీరందరూ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 డి ద్వారా వివరాలు ఇవ్వాలని, మీకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీరు ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, అందుకు గాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనలను పాటించాల్సిందే

**అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్**



**భువనగిరి ప్రభాతవార్త:** లోక్‌సభ సాధారణ పి.బెన్ శలో ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ అన్నారు. సోమవారం ఆయన తన ఛాంబరులో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశమై మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 127-ఏసెక్షన్ ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని, ఎన్నికల నోటిఫికేషన్ తేదీ సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని తెలిపారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రోఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు, కరపత్రాలు, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతిపై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్‌తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం ధరకు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు, ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, శ్రీకాంత్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి చిహ్నాలు జాతరలు

**-ఘనంగా గంగమ్మ జాతర వేడుకలు**



**యాద్గార్‌పల్లి(మిర్యాలగూడ), ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభింప చేస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో జరిగిన గంగమ్మతల్లి జాతరలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుతో కలిసి అయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యాదవ సంప్రదాయ బేరిడప్పులు మోగించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మతల్లీ అశీస్సులు ఎల్లప్పుడు మనందరిపై ఉండాలని కోరుకుంటూ అందరూ అయురారోగ్యాలతో ఉండాలన్నారు. అనంతరం యాదవులు గజ్జెల లాగులు, బేరి డప్పుచప్పులు, ఓలింగా ఓలింగా అంటూ నినాదాలతో పెద్ద సంఖ్యలో మహిళలు అందంగా అలంకరించిన గంపలను నెత్తిపై తీసుకొచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి అప్పనబోయిన వెంకటమ్మవెంకటయ్య, బంటు రామచంద్రు, చిమట అంజనేయులు, పాక మధు, చిమట పాపయ్య, ఎడ్ల సురేష్, రామాంజి శంకర్, రవి, రమేష్, బక్కయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.